# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్

- డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం
- ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం
- ప్రభుత్వం చేసే మంచి పనులను డ్రైవర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పరదాలు కట్టుకుని రాలేదు... దర్జాగా ఆటోలో వచ్చాం
- చెడుపై మంచి సాధించిన విజయమే పండుగల స్ఫూర్తి
- దుష్టులు మళ్లీ రాకూడదు... అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- 'ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.436 కోట్ల జమ
- క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణించిన సీఎం
- వేర్వేరు ఆటోల్లో సభా ప్రాంగణానికి వచ్చిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్

2



*కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనలో మరో పథకాన్ని ప్రారంభించాం. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ద్వారా ఒక్కో ఆటో డ్రైవర్ ఖాతాలో రూ.15,000లు జమ చేయడం ఆనందంగా ఉంది. ఈ పథకం ద్వారా 2,90,669 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.436 కోట్లు అందించాం. 15 నెలల కాలంలో సంక్షేమానికి లోటు లేదు... అభివృద్ధికి తిరుగులేదు అనే ప్రజల మాట, వారి ఆశీర్వాదం ఎంతో సంతృప్తినిచ్చింది. రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజల దీవెనలతో ముందుకు సాగుతాం*

– సీఎం చంద్రబాబు



## 14 కిలోమీటర్లు ఆటోలో..

- సీఎం చంద్రబాబు ప్రయాణం
- ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి ఆటోలో వెళ్లిన వైనం
- దారిలో డ్రైవర్ కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఆరా
- పేదల జీవన ప్రమాణాలు పెంచుతామని భరోసా

- వివరాలు 3 లో..

'పూర్వోదయ' పూర్తిస్థాయిలో

## సద్వినియోగం



- ఏపీలో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలి
- ఉత్పత్తులకు విలువ జోడింపుతో మార్కెట్ విస్తరణ
- డ్వాక్రా సంఘాలకు సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యత
- వ్యవసాయ అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

- వివరాలు 6 లో..

## వేడి గంజి పడి చిన్నారులకు గాయాలు.. సీఎం చంద్రబాబు ఆవేదన

- మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం
- విశాఖలో ఆలయం వద్ద అన్నదానంలో దుర్ఘటన

- వివరాలు 8 లో..

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా..

## హామీలన్నీ నిలబెట్టుకుంటాం

- ఐదేళ్ల వైసీపీ అరాచకపాలనలో ఆటోడ్రైవర్లకు అనేక ఇబ్బందులు
- యువగళం హామీ మేరకు ఆటోలపై గ్రీన్ ట్యాక్స్ తగ్గించాం
- మీ రుణం తీర్చుకునేందుకే ఆటోడ్రైవర్ సేవలో పథకం
- డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతాలు
- ఆటోడ్రైవర్ సేవలో.. ప్రారంభ కార్యక్రమంలో మంత్రి లోకేష్



*గత ఎన్నికల్లో అఖండ విజయం అందించి రాష్ట్ర ప్రజలు తమపై పెట్టిన గురుతర బాధ్యతను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రజల రుణం తీర్చుకోవడమే తమ ప్రథమ కర్తవ్యమన్నారు. ఆ క్రమంలోనే ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామన్నారు. స్త్రీశక్తి పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు అండగా ఉండేందుకు ఏడాది రూ.15 వేల ఆర్థిక సాయం అందించేలా ఆటోడ్రైవర్ సేవలో పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.*

4

మహిళలకు ఆర్థికంగా

## అండగా ఉంటాం

- మహిళా ఆటో డ్రైవర్‌తో మాటామంతిలో మంత్రి లోకేష్
- స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన మంత్రి
- మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్వర్ణలత

7



జాతీయస్థాయి ఐటీఐ పరీక్షల్లో

## రాష్ట్ర విద్యార్థుల ప్రతిభ

- వివిధ ట్రేడ్‌ల్లో 17 మంది విద్యార్థులకు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ముగ్గురు విద్యార్థులకు సత్కారం
- విద్యార్థులను అభినందించిన మంత్రి లోకేష్

7



## ఆటోడ్రైవర్ల జీవనానికి భరోసా

- జగన్‌రెడ్డి పాలనలో వారికి కష్టాలు
- కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది
- విజనరీ నాయకుడు చంద్రబాబు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

9



చైతన్యరథం



# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్

- డ్రైవర్ల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేస్తాం
- ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం
- ప్రభుత్వం చేసే మంచి పనులను డ్రైవర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పరదాలు కట్టుకుని రాలేదు... దర్జాగా ఆటోలో వచ్చాం
- చెడుపై మంచి సాధించిన విజయమే పండుగల స్ఫూర్తి
- దుష్టులు మళ్లీ రాకూడదు... అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- 'ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.436 కోట్ల జమ
- క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణించిన సీఎం
- వేర్వేరు ఆటోల్లో సభా ప్రాంగణానికి వచ్చిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్



విజయవాడ (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సీఎం చంద్ర బాబు శనివారం ప్రారంభించి లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఆటో,క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేలు వారి బ్యాంక్‌ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు. సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీచొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి.. సంక్షేమం దరిచేరిందన్నారు. ఉబర్, ర్యాపిడో వంటి యాప్‌లు ఉన్నాయి. వీటి ద్వారా ఆటో డ్రైవర్లు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఆటో డ్రైవర్ల కోసం ఓ యాప్ తెస్తాం. ఆ యాప్ ద్వారా ఆటో డ్రైవర్లకు బుకింగ్‌లు వచ్చేలా చూస్తాం. కిరాయి కోసం ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చుపెడతాం. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి...ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పని చేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఆటోడ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఎవరికి లంచాలు ఇవ్వకుండా, కార్యాలయాలకు తిరగకుండా అర్హుల అందరి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. అర్హుల్లో ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి... అర్హతను బట్టి ఖాతాలో వేస్తామని సీఎం భరోసా ఇచ్చారు.

## గుంతలు పూడ్చాం... ఆటో రిపేర్ల ఖర్చు తగ్గించాం

గత పాలకులు రోడ్లను అస్సలు ఏ మాత్రం పట్టించుకోలేదు... ధ్వంసం చేశారు. మేం వచ్చేసరికి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గత పాలకుల హయాంలో వాహనాల్లో ప్రయాణిస్తే ఒళ్లు హూనం అయ్యేది. ఆటోల రిపేర్లకే ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల రిపేర్లపై పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. దీంతో వాహనాలు సాఫీగా సాగుతున్నాయి. రిపేర్ల ఖర్చు తగ్గింది. గతంలో ఆటోలపై పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు. అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దుచేస్తాం. చలానా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పండి

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డబ్బులు డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. డ్రైవర్లకు ఇది పండుగ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. 15 నెలల్లో ప్రతీ పేదవాడి జీవితంలో మార్పు తెచ్చే దిశగా మెరుగైన పాలన అందిస్తూ వచ్చాం. కూటమి ప్రభుత్వం సూపర్ 6 అమలు చేస్తుంటే... ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ తెచ్చి ఆర్థిక భారం తగ్గించారు. చెప్పిన పని చెప్పినట్లుగా చేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమం సూపర్ 6 ద్వారా ఏపీలోనే అమలు చేస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. అన్న క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. పాఠశాలల్లో మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. దసరా జరుపుకున్నాం... ఓజీ సినిమా చూశాం.. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో ఉన్నాం. ఇలా నిత్యం ఏదోక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ఉన్నాం. ఆటోడ్రైవర్ల ఇంట్లో ఆడబిడ్డలు కూడా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వాడుకోవచ్చు. స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయ్యింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. డ్రైవర్ల కోసమే కాదు... ప్రజలందరికీ మంచి జరిగేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మంచి చేస్తోన్న కూటమి ప్రభుత్వం గురించి డ్రైవర్లంతా ప్రజలకు వాస్తవాలు వివరించాలి. మంచి చేస్తున్న ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సిందని సీఎం వివరించారు.

## దసరా, దీపావళి పండుగలే స్ఫూర్తి

దుష్టశక్తులను అంతం చేసినందుకు దసరా, దీపావళి పండుగలు జరుపుకుంటాం. ఈ పండుగలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని ఉత్సాహంతో చేసుకోవాలి. ఆ పండుగల సారాంశాన్ని గ్రహించాలి. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా జాగ్రత్త పడాలి. ఈ పండుగలు నేర్పించే పాఠాలను అర్థం చేసుకోవాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు.

- (మిగతా వివరాలు 3లో)





# 14 కిలోమీటర్లు ఆటోలో..

- సీఎం చంద్రబాబు ప్రయాణం
- ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి ఆటోలో వెళ్లిన వైనం
- దారిలో డ్రైవర్ కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఆరా
- పేదల జీవన ప్రమాణాలు పెంచుతామని భరోసా



అమరావతి (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉండవల్లి నుంచి విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం వరకూ సీఎం చంద్రబాబు నాయుడు 14 కిలోమీటర్లు ఆటోలో ప్రయాణించారు. తాడేపల్లికి చెందిన ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ ఆటోలో ఆయన కుటుంబసభ్యులు సతీమణి తస్లీం, కుమారుడితో కలిసి ప్రయాణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఆటోలో ప్రయాణించటంపై ఆటో డ్రైవర్ ఆఫ్సర్ ఖాన్, ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రయాణ సమయంలో ఆటో డ్రైవర్ అప్సర్ ఖాన్ కుటుంబ ఆర్థిక స్థితిగతుల్ని, సాధక బాధకాల్ని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎప్పటి నుంచి ఆటో డ్రైవింగ్ వృత్తిలో ఉన్నారంటూ అఫ్సర్ ఖాన్ ను ప్రశ్నించారు. అఫ్సర్ ఖాన్ కుమారుల చదువుల గురించి, వారి కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాల గురించీ ఆరా తీశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారా అంటూ అఫ్సర్ ఖాన్ సతీమణిని అడిగి తెలుసుకున్నారు. ఉచిత గ్యాస్ సిలెండర్లు వస్తున్నాయా, కుటుంబ సభ్యులు ఎవరైనా పెన్షన్ తీసుకుంటున్నారా అని వివరాలు తెలుసుకున్నారు. ఊబర్ లాంటి ప్రత్యేకమైన యాప్ ద్వారా ఆటో కిరాయి వచ్చేలా చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడానికే కృషి చేస్తున్నామని వివరించారు. అలాగే పిల్లలను చక్కగా చదివించుకోవాలని... పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా చూడాలని ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ దంపతులకు సీఎం సూచించారు. అమరావతి రాజధానికి ప్రపంచ స్థాయి కంపెనీలు వస్తాయని..అఫ్సర్ ఖాన్ కుమారులు ఇక్కడే ఉద్యోగాలు పొందవచ్చని సీఎం చెప్పారు. విజయవాడ నగరంలో నెలకొన్న పరిస్థితులు, వాట్సప్ గవర్నెన్సు సేవల వినియోగంపైనా ఆటో డ్రైవర్ కుటుంబం నుంచి సమాచారం తెలుసుకున్నారు. ప్రజలందరి కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తెచ్చామని తెలిపారు.

కరెంటు ఛార్జీలు వచ్చే నెల నుంచి తగ్గుతాయని... భవిష్యత్తులో మరింత తగ్గిస్తామని తెలిపారు. గతంలో రోడ్లన్నీ గోతులతో ఉండేవని... ఇప్పుడు ఆ సమస్య తీరిందని సీఎంకు ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ వివరించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా అప్సర్ ఖాన్ తాజాగా రూ.15వేల ఆర్థిక సాయం అందుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా అప్సర్ ఖాన్ కుటుంబానికి రూ.13 వేలు కూటమి ప్రభుత్వం అందించింది. దీపం 2.0 ద్వారా మూడు సిలెండర్లు ఆ కుటుంబానికి ఉచితంగా అందాయి. గత ఏడాది బుడమేరు వరదల్లో ఆటో మునిగిపోవటంతో మరమ్మతులకు అప్సర్ ఖాన్ కు కూటమి సర్కార్ రూ.10 వేలు చెల్లించింది.

# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్

*(2వ పేజీ తరువాయి)*

16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని తిరుగుతూ ఎక్కడికక్కడ గోతులు తవ్వారు. ప్రజల్ని భయాందోళనలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశక్తులు తిరిగి రాకుండా, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలి. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు. గుజరాత్‌లో 25ఏళ్లుగా ఉన్న సుస్థిర పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి. కేంద్రంలో 15ఏళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందునే ప్రజల కష్టాలు తీరాయి. వైకుంఠపాళీ వల్ల రాష్ట్రానికి ఇబ్బందులే. అందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి సాధ్యం. 16 నెలల కాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టాం. సంపద సృష్టించి పేదలకు పంచుతూ సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గతంలో మాదిరిగా పరదాలు కట్టుకుని రాలేదు... ఆటోలో దర్జాగా వచ్చాం. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలని ముఖ్యమంత్రి అన్నారు.



## కష్ట, సుఖాలు తెలుసుకుంటూ ఆటోలో ప్రయాణం...

సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి సభా ప్రాంగణం వరకు ఆటోలో ప్రయాణించారు. సుమారు 14 కిలోమీటర్ల దూరం సీఎం ఆటోలో ప్రయాణించారు. ముఖ్యమంత్రితో పాటు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మాధవ్ ఆటోల్లో ప్రయాణించారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా 14 కిలోమీటర్లు ఆటోలో ప్రయాణించిన సీఎం చంద్రబాబు వారి కుటుంబ స్థితిగతులను నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నామని సీఎం అడిగిన ఓ ప్రశ్నకు ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ సమాధానమిచ్చారు. ఆటో ద్వారా ప్రజలను, ప్రయాణికుల్ని గమ్య స్థానాలకు చేరుస్తూ చేస్తున్న సేవ అభినందనీయమని సీఎం బదులిచ్చారు. ఆటోల్లో వెళ్తున్న చంద్రబాబును, ఇతర నేతలను చూసి ప్రజలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ నేతలు ముందుకు కదిలారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, ముత్యాలంపాడు గవర్నమెంటు ప్రెస్ మీదుగా సీఎం సహా ఇతర నేతలు ఆటోల్లో ప్రయాణించారు. ఆటోల్లో సభా ప్రాంగణానికి చేరుకోగానే ప్రయాణానికి సంబంధించిన డబ్బులను ఆటో డ్రైవర్లకు చంద్రబాబు, ఇతర నేతలు అందచేశారు.

ఆటోడ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాలను ధరించి సీఎం, డిప్యూటీసీఎం, మంత్రి లోకేష్, మాధవ్ సభలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి సంకేతంగా వేదిక మీద నేతల వెనుక మూడు ఆటోలను నిర్వాహకులు ప్రదర్శించారు. లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లతో కలిసి నేతలు వేదిక మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, రవాణా శాఖ ఉన్నతాధికారులు సహా స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.





చైతన్యరథం

## ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా..

# హామీలన్నీ నిలబెట్టుకుంటాం

- ఐదేళ్ల వైసీపీ అరాచకపాలనలో ఆటోడ్రైవర్లకు అనేక ఇబ్బందులు
- యువగళం హామీ మేరకు ఆటోలపై గ్రీన్ ట్యాక్స్ తగ్గించాం
- మీ రుణం తీర్చుకునేందుకే ఆటోడ్రైవర్ సేవలో పథకం
- డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతాలు
- ఆటోడ్రైవర్ సేవలో.. ప్రారంభ కార్యక్రమంలో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. గత ఎన్నికల్లో ప్రజలు మాపైన ఒక పవిత్ర బాధ్యత పెట్టారు. గత పాలకులు మీటింగ్ పెడితే పరదాలు, బారికేడ్లు కట్టేవారు. ఈరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సామాన్యుల మాదిరి మీ ముందుకు వచ్చారు. మీ రుణం తీర్చుకోవడమే మా లక్ష్యం అన్నారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా విజయవాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారు ఉంది.. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో డబుల్ ఇంజన్ సర్కారు అద్భుతంగా పనిచేస్తుండటం వల్లే ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నామని స్పష్టం చేశారు. ఇది మీ అందరి ప్రభుత్వం... మళ్ళీ వస్తాం... మీ పిల్లల భవిష్యత్తు చూసుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

### రాజకీయ చర్చలన్నీ ఆటోల్లోనే..

ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా... ఆటో ఎక్కిన వారిని నవ్వుతూ పలకరించేది ఆటో డ్రైవర్లు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల వరకూ చర్చించేది ఆటోలోనే. గత పాలకులు ఐదేళ్లు ఎంత అరాచక పాలన చేశారో చూసాం.. మీ మౌత్ పబ్లిసిటీ దెబ్బకి వై నాట్ 175 కాస్త కేవలం 11 అయ్యింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు డ్రైవర్‌గా నటించిన సినిమా డ్రైవర్ రాముడు. మీ అందరి బాలయ్య, నా ముద్దుల మావయ్య డ్రైవర్‌గా నటించిన సినిమా లారీ డ్రైవర్. పవనన్న డ్రైవర్‌గా నటించిన సినిమా అత్తారింటికి దారేది. అన్నీ సూపర్ హిట్లే. అన్న ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసి చైతన్యరథంపై తిరిగితే ఢిల్లీ గడగడ లాడింది.

మన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆటో డ్రైవర్ల కష్టాలు బాగా తెలుసు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా ఆటో డ్రైవర్లకు సహాయం అందిస్తూనే ఉన్నారు. వారి కష్టాలు తీర్చేందుకే ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిందని మంత్రి లోకేష్ వివరించారు.

### మంచితనంలో మిన్న ఆటో డ్రైవర్లు

ఒక ఆటో వెనుక రాసిన కొటేషన్ నాకు బాగా నచ్చింది. "వర్షం ఎలా పడుతుంది అని మీ పిల్లలు అడిగితే..దేవుడు కురిపిస్తాడని చెప్పొద్దు... ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం పడుతుంది అని చెప్పండి.." అనే కొటేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ఒక ఆటో డ్రైవరన్న ప్రచారం చేస్తున్నాడు. అందరూ బాగుండాలి... అందులో నేనుండాలి. జరభద్రం భయ్యా.. మనమంతా క్షేమంగా ఇంటికి చేరాలి వంటి ఆటో వెనుక రాసుకున్న కొటేషన్లు లాగానే వారు తమ మంచితనాన్ని చాటుకుంటున్నారు. ఆటో వెనుక ఉండే నవ్వు తెప్పించే ఆహ్లాదకరమైన కొటేషన్లు అందరినీ ఆకట్టుకుంటాయి. అప్పుచేసి కొన్నానురా... నన్ను చూసి ఏడవకురా, హాయ్‌అని ఆశపెట్టకు.. బై అని బాధ పెట్టకు... వంటివి చాలా సరదాగా ఉంటాయి. పెద్దమనసున్న వ్యక్తులు ఆటోడ్రైవర్లు. ఆటోలో బ్యాగు మరిచిపోయి వెళ్లిపోతే... వెతికి మరీ అప్పగిస్తున్నారు. మొబైల్ వదిలిపోతే... తిరిగి ఇస్తున్నారు. విలువైన వస్తువులను పోలీసులకు అప్పగిస్తున్నారు. ఆటో యూనియన్ల ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మంత్రి లోకేష్ అన్నారు.

### మీ రుణం తీర్చుకునేందుకే..

ఎన్ని సమస్యలున్నా... ఎన్ని కష్టాలున్నా... నవ్వుతూ ప్రయాణికులను ఆదరిస్తారు ఆటోడ్రైవర్లు. యువగళం పాదయాత్రలో ఆటో డ్రైవర్లతో సమావేశమై వారి





సమస్యలు, కష్టాలు తెలుసుకున్నాను. కామన్ మ్యాన్ కార్ ఆటో... వానొస్తే తడవకుండా ఇంటిదగ్గర దింపేది మీరే. సామాన్యుడి కారు ఆటో, వర్షం వస్తే ఇంటికి తీసుకెళ్లేది ఆటో డ్రైవర్లు. పిల్లల్ని భద్రంగా స్కూలుకి తీసుకెళ్లి తెచ్చేది మీరే...అనారోగ్యమైతే అంబులెన్సులా మారి ఆస్పత్రికి తీసుకెళ్లేది ఆటోవాళ్లే. పనికి వెళ్లాలన్నా, ఆఫీసుకు చేరుకోవాలన్నా, బస్సూ, రైలు ప్రయాణాలకు ఫీడర్ వెహికల్ ఆటో మాత్రమే. మీరు ఆటో తోలడం ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారు. మీ రుణం తీర్చుకునేందుకే ఈ పథకం పేరు –ఆటో డ్రైవర్ల సేవలో – అని పెట్టాం. కార్మికులు, డ్రైవర్లు భక్తిశ్రద్ధలతో తమ వాహనాలు పూజలు చేసి, ఆనందంగా దసరా పండుగ చేసుకున్నారు. దసరా అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఒక్కో డ్రైవరుకు రూ.15000 ఇస్తున్నాం. సుమారు 3లక్షలమంది డ్రైవర్లకు ఈ పథకం కింద రూ.436 కోట్లు అందిస్తున్నాం. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. కుడి చేత్తో పది ఇచ్చి ఎడమ చేత్తో వంద లాగేశారు. వైసీపీ ఐదేళ్లలో పాలనలో గుంతల్లో పడి ఆటోలకు జరిగిన ప్రమాదాలకు లెక్కేలేదు. పోయిన ప్రాణాలు ఎన్నో? ఆటోల రిపేర్లకు వేలకు వేలు ఖర్చు చేయలేక ఆటోలు అమ్ముకున్నారు. గతంలో గ్రీన్ ట్యాక్స్ పేరుతో బాదేశారు. వైసిపి హయాంలో గుంతలు పూడ్చే దిక్కు లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పవనన్న నేతృత్వంలో రూ.3వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చాం. పాత వాహనాలపై ఉన్న గ్రీన్ ట్యాక్స్ రూ.20 వేలను రూ.3 వేలకు తగ్గించాం. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆటో స్టాండ్లలో చార్జింగ్ పాయింట్, వాటర్, ఇతర మౌలిక సదుపాయాల కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### మహిళలను గౌరవిస్తేనే..

ఆవకాయ పట్టాలన్నా , అంతరిక్షానికి వెళ్లాలన్నా, ఆటో తోలాలి అన్నా మహిళలే. నేను ఈ వేదికకు వచ్చిన ఆటోను నడిపిన మహిళా ఆటో డ్రైవర్ స్వర్ణలత. ఆమె ఇంట్లో కష్టాలు నేను తెలుసుకున్నా. మగవాళ్లకన్నా ఆ అక్కే అద్భుతంగా ఆటో నడిపింది. స్వర్ణలత ఆటో తోలుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇంట్లో ఆమె భర్త సహకరిస్తున్నారు. కలసికట్టుగా కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పిల్లల్ని బాగా చదివించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఆవిడకు అందాయి. తల్లికి వందనం వచ్చింది, దీపం పథకంలో సిలెండర్లు వచ్చాయి, వారి అత్తగారికి ప్రజాప్రభుత్వం పెన్షన్ ఇస్తోంది. మహిళల్ని గౌరవిస్తేనే సమాజం బాగుపడుతుంది. అప్పట్లో మంత్రి రోజా మహిళల్ని కించపరిచేలా మాట్లాడారు. ఆమెకు చీర, గాజులు ఇచ్చి నిరసన తెలిపేందుకు తెలుగు మహిళలు ఆటోలో వెళ్లారు. ఆటోలో మహిళలను తీసుకెళ్లిన హమీద్ బాషాకి చెందిన ఆటోని పోలీసులతో మంత్రి రోజా సీజ్ చేయించారు. ఈ విషయాన్ని చంద్రబాబుకి చెబితే ఎలాంటి సాయమైనా చేసి హమీద్ ను ఆదుకోవాలని చెప్పారు. మహిళలను కించపర్చేపదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి పదాల వాడకూడదు. మహిళలను గౌరవించడంపై ప్రతి ఆటోడ్రైవర్ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

### మంగళగిరి చేనేత కండువాలతో స్వాగతం

అంతకు ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఉండవల్లి నుంచి ఆటోల్లో సింగ్ నగర్ బయలుదేరారు. ఆటోలు ఎక్కే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ల కు మంత్రి లోకేష్ మంగళగిరి చేనేత కండువాలు కప్పి స్వాగతం పలికారు. సీఎం, డిప్యూటీ సీఎం, లోకేష్‌లకు మద్దతు గా మంగళగిరి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అందరినీ మంత్రి లోకేష్ ఆత్మీయంగా పలకరించారు. బాణసంచా పేలుళ్లు, తీన్ మార్ దప్పులతో మంగళగిరి యువత సందడి చేసింది.


















SAROVAR









# 'పూర్వోదయ' పూర్తిస్థాయిలో సద్వినియోగం

- ఏపీలో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలి
- ఉత్పత్తులకు విలువ జోడింపుతో మార్కెట్ విస్తరణ
- డ్వాక్రా సంఘాలకు సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యత
- వ్యవసాయ అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పూర్వోదయ స్కీంను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. పూర్వోదయ మిషన్‌లో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో రూపొందించు కోవాల్సిన ప్రణాళికలపై సీఎం చంద్రబాబు శనివారం క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకో వాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు.. వాటిపై ఆధారపడిన వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చూడాలన్నారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలని.. అలాగే రాష్ట్రాభివృద్ధికి మరింతగా తోడ్పడేలా ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రధాన పంట లతో పాటు... అంతర పంటలు వేయడం ద్వారా కూడా ఆదాయం రెట్టింపయ్యేలా చూడాలన్నారు. అలాగే జాతీయంగా.. అంతర్జాతీయంగా హై డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై అధ్యయనం చేసి.. ఆ మేరకు ఎగుమతులకు అనుగుణంగా ఉత్పత్తి చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి పంటలకు డిమాండ్ ఉంటుందో అంచనా వేసి... దానికి అనుగుణంగా ఆ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. మన వాతా వరణంలో ఏయే పంటలు పండుతాయో అధ్యయనం చేసి.. మన వాతావరణంలో పండించగలిగే అన్ని రకాల పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని సీఎం వివరించారు.

### రైతులను పరిశ్రమలకు అనుసంధానం చేయాలి

రైతులను పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇలా చేయగలిగితే... రైతులు పంట ఉత్పత్తి, ధర విషయంలో నష్టం లేకుండా ఉంటుందన్నారు. ఈ మేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల (ఎఫ్పీఓ)ను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎఫ్పీఓలకు కేంద్రం ఆర్థికంగా అండగా నిలుస్తోందని చంద్రబాబు వివరించారు. ఉద్యాన రంగ రైతులకు.. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అందరికీ కలిసి వచ్చేలా ఓ వర్క్ షాప్ నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రకాల ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబులిటీ వచ్చేలా చూడాలని చెప్పారు. అలాగే ఆక్వా ఉత్పత్తుల సాగు రెట్టింపయ్యేలా చూడాలన్నారు. ఆక్వా కల్చర్ యూనివర్శిటీ ఏర్పాటుపై ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న లాజిస్టిక్స్‌ను కూడా పూర్తిగా వినియోగించుకోగలిగితే అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. ప్రతి రైతుసేవా కేంద్రం పరిధిలో 2 వేల హెక్టార్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు ఉన్నాయని... ఆ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏయే పంటలు ఉన్నాయనే విషయాన్ని విశ్లేషించి... రైతులకు అన్ని రకాలుగా అవగాహన కల్పించేలా రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని వినియోగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్లస్టర్ ఆధారంగా పశువుల కోసం సామూహిక షెడ్ల నిర్మాణంపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పశువుల కోసం ఏర్పాటు చేసే సామూహిక షెడ్ల నిర్వహణ, పశు పోషణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పచెప్పే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. పశువుల షెడ్ల ఏర్పాటుతో పాటు.. పాల ఉత్పత్తి యూనిట్లు, చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల సంఖ్యను పెంచడం, పాల ఉత్పత్తి పెరిగేలా చూడడం... పశు వ్యాధులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. ఆ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఉండేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిజమైన అభిమాని కల!



- తన పెళ్లికి రావాలని యువతి ఆహ్వానం
- హఠాత్తుగా ప్రత్యక్షమై ఆశ్చర్యపరిచిన యువనేత లోకేష్
- బిజీ షెడ్యూల్లోనూ ఆమె ఇంటికి వెళ్లిన మంత్రి
- ఆనందంతో పొంగిపోయిన పెళ్లి కుమార్తె కుటుంబం

అమరావతి (చైతన్యరథం): తాను ఎంతటిస్థాయిలో ఉన్నా అభిమానులు, పార్టీ కార్యకర్తల కోసం ఎంతవరకైనా వెళ్లే నైజం యువనేత, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సొంతం. లోకేష్ లోని ఆ విలక్షణమైన వ్యక్తిత్వమే లక్షలాది మంది యువతను ఆయనకు అభిమాను లుగా మార్చింది. తమ పెళ్లికి రావాలని ఓమహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన లోకేష్ శనివారం అకస్మాత్తు గా వారిఇంట ప్రత్యక్షం కావడంతో ఆశ్చ ర్యంతో ఆఅభిమాని నోట మాటరాలేదు.

యువగళం ద్వారా లక్షలాదిమంది యువతీయువకుల్లో చైతన్యాన్ని రగిల్చి జగన్మోహన్‌రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడంలో యువ నేత లోకేష్ పాదయాత్ర కీలకపాత్ర పోషించింది. యువగళంలో భాగంగా 2023 ఆగస్టు 20వ తేదీన యువనేత లోకేష్ విజయవాడ నగరంలో నిర్వహిం చిన పాదయాత్రకు నభూతో నభవిష్యత్ అన్నవిధంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆ రోజు విజయ వాడలో లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర మరుసటిరోజు (21–8–2023) తెల్లవారుజామున 3.30గంటల వరకు కొనసాగింది. అర్థరాత్రి వేళలో సైతం వేలాదిమంది ప్రజలు రోడ్లవెంట నిలబడి యువనేతకు బ్రహ్మరథం పట్టా రు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ(భవ్య) అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపింది. యువ గళం యాత్ర ద్వారా లోకేష్ అభిమానిగా మారిన భవ్య... తన పెళ్లికి విచ్చేసి ఆశీ ర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానపత్రిక పంపించారు. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. ఆమె మన సులో ఓ చిన్న ఆశ, మరో అనుమానం. తన ఆహ్వానాన్ని స్వీకరించి ఎంతోబిజీగా ఉండే లోకేష్ వస్తారా అని. అయితే ఆమె అనుమానాలు పటా పంచలు చేస్తూ శని వారం మధ్యాహ్నం సమయంలో మొగ ల్రాజపురంలోని ఆమె ఇంటివద్ద మంత్రి లోకేష్ ప్రత్యక్షమయ్యారు. భవ్య నోట మాటరాలేదు.ఆనందం, ఆశ్చర్యం, ఉద్వే గం అన్నీ కలగలిపిన భావోద్వేగం. ఆమె తల్లిదండ్రులు పట్టలేని ఆనందంతో లోకేష్‌ని ఆహ్వానించారు. ఎంతో బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

- అర్హులైన అందరి ఖాతాల్లో రూ. 15 వేల చొప్పున జమ
- ఆర్థికంగా ఇబ్బందులున్నా అండగా నిలుస్తున్నాం
- కూటమి పాలనలో ప్రజలకిచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నాం
- గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్‌తో నడ్డివిరిస్తే.. కూటమి ప్రభుత్వం ఆదుకుంది
- 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ (చైతన్యరథం): సమర్థమైన నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. అందుకు కూటమి ప్రభుత్వ పాలనే నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గా స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలందరికీ అండగా నిలుస్తోందన్నారు. స్త్రీ శక్తి పథకంతో ఇబ్బందిపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఉండవల్లి లోటస్ పాయింట్ నుంచి విజయవాడ సింగ్ నగర్ వరకు జి. రాజేష్ అనే డ్రైవర్‌కి చెందిన ఆటోలో ఆయన కుటుంబ సభ్యులతో కలసి ప్రయాణించారు. అనంతరం సింగ్ నగర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి వర్గానికి అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ సందర్భాల్లో ఆటో డ్రైవర్లను కలిసినప్పుడు గ్రీన్ టాక్స్‌తో పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి తీసుకువచ్చారు. రహదారుల నిర్వహణ చేయకపోవడం వల్ల ఏ విధంగా నష్టపోతున్నది చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర లోపే ఆ సమస్యలకు పరిష్కారం చూపాం. గత ప్రభుత్వం వాహన మిత్ర పేరిట రూ. 10 వేలు ఇచ్చింది. ఇచ్చిన రూ. 10 వేలు రోడ్ల మీద గుంతలు పూడ్చకపోవడం వల్ల ఆటోలకు మరమ్మత్తులు చేయించుకోవడానికి కూడా చాలేవి కాదు. ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మత్తులు చేశాం. అవసరం ఉన్న చోట కొత్త రోడ్లు నిర్మించామని పవన్ తెలిపారు.

### మాట నిలబెట్టుకున్నాం

స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కేబినెట్‌లో చర్చకు వచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించీ ముందుగా ప్రస్తావించాం. స్త్రీ శక్తి పథకం వారి ఉపాధిని దెబ్బ తీసే అవకాశాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు ఆటో డ్రైవర్లను ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయబోమని ముఖ్యమంత్రి మాటిచ్చారు. ఆ ప్రకారం ఆటో డ్రైవర్ల అందరి ఖాతాల్లో రూ. 15 వేలు చొప్పున జమ చేస్తున్నాం. కష్టాల్లో మీకు వెన్నుదన్నుగా నిలవాలనేది కూటమి ప్రభుత్వ ఉద్దేశం. ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నా ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నందుకు ఆటో డ్రైవర్లందరి తరపున సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఎన్నికల ముందు పిఠాపురం పర్యటనలో ఉండగా నేను ఆటోలో ప్రయాణించిన సందర్భంలో ఆ ఆటో డ్రైవర్ ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్ సోదరులకు ఎదురయ్యే ఇబ్బందులను, వారి సమస్యలను నాకు వివరించారు. ఈ రోజున ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం ద్వారా స్త్రీ శక్తి పథకంతో మీకు జరుగుతున్న నష్టాన్ని భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నాం. అర్హులైన 2 లక్షల 90 వేల 234 మందికి ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. మీ అందరి కోసం కూటమి ప్రభుత్వం రూ. 436 కోట్ల భారాన్ని ఆనందంగా మోస్తుంది. ఆటో డ్రైవర్లకు అండగా నిలబడి, వారి జీవనోపాధి కాపాడటం బాధ్యతగా భావిస్తున్నాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో భవిష్యత్తులోనూ ఆటో డ్రైవర్ సోదరులకు అండగా ఉంటామని పవన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళలు నిలదొక్కుకునేందుకు అండగా ఉంటాం

- మహిళా ఆటో డ్రైవర్‌తో మాటామంతిలో మంత్రి లోకేష్
- స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన మంత్రి
- మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్వర్ణలత



అమరావతి (చైతన్యరథం): విజయవాడలో ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 11.5 కి.మీ.లు ఆటోలో ప్రయాణించారు. ఉండవల్లి నివాసం నుంచి ప్రకాశం బ్యారేజి, విఎంసి ఆఫీసు, కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, సీతంపేట గేటు, సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్లు సెంటర్ మీదుగా మాకినేని బసవపున్నయ్య స్టేడియానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత అనే మహిళకు చెందిన ఆటోలో ప్రయాణించిన లోకేష్... ఆమెతో ముచ్చటిస్తూ కుటుంబ నేపథ్యం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల వివరాలను వాకబు చేశారు. తాము విజయవాడ ఆటోనగర్ లో నివాసం ఉంటున్నామని, మహిళను అయినప్పటికీ తన భర్త నమ్మకంతో తనను ఈ వృత్తిలో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. 2014లో నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శిక్షణ పొందానని, ఆయన చేతులమీదుగానే షీ ఆటోలను తమకు అందజేశారని ఆమె తెలిపింది. తమ కుమార్తె సీఏ చదువుతోందని, కుమారుడు ఆర్మీలో చేరాలని ఆసక్తిగా కనబరుస్తున్నాడని చెప్పింది. ప్రస్తుతం పెట్రోలు ఖర్చులు పోను నెలకు పదివేల రూపాయల వరకు సంపాదిస్తున్నానని తెలిపింది. ఎక్కువగా తమ ఆటోలో మహిళలే ప్రయాణిస్తుంటారని చెప్పింది. మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో మీరు చూపుతున్న చొరవకు హ్యాట్సాప్ అని మంత్రి లోకేష్‌కు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం కింద ప్రభుత్వం రూ.15వేలు అందజేస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. భార్యాభర్తలిద్దరూ చెరొక పని చేసుకుంటే కుటుంబాన్ని సాఫీగా నడపవచ్చని చెప్పిన మంత్రి లోకేష్.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# శ్రీశైలం దేవస్థానానికి సూర్య కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మినీ బస్ విరాళం

**- మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలు అందజేత**

ఉండవల్లి (చైతన్యరథం): భక్తుల సౌకర్యార్యం శ్రీశైలం దేవస్థానానికి విజయవాడకు చెందిన సూర్య కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ రూ.23 లక్షల విలువచేసే 25 సీట్ల సామర్థ్యం గల మినీ బస్‌ను విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలను శనివారం దేవస్థానం అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సూర్య కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావుతో పాటు 20 సూత్రాల అమలు కమిటీ మాజీ ఛైర్మన్ వై.సాయిబాబు, శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఆర్.మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.




జాతీయస్థాయి ఐటీఐ పరీక్షల్లో

# రాష్ట్ర విద్యార్థుల ప్రతిభ




- వివిధ ట్రేడ్‌ల్లో 17 మంది విద్యార్థులకు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ముగ్గురు విద్యార్థులకు సత్కారం
- విద్యార్థులను అభినందించిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): విద్యార్థులను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఐటీఐ కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానించడంతో పాటు వారికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక, ఆచరణాత్మక శిక్షణను ప్రభుత్వం అందిస్తోంది. ఫలితంగా మన విద్యార్థులు జాతీయ స్థాయి ఐటీఐ పరీక్షల్లో రాణించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా లాభదాయకమైన ఉపాధి అవకాశాల కోసం పోటీపడేందుకు సదరు శిక్షణ ఎంతగానో దోహదపడుతోంది. కూటమి ప్రభుత్వ కృషి కారణంగా ఆల్ ఇండియా ఐటీఐ పరీక్షల్లో వివిధ ట్రేడ్ లకు సంబంధించి 17 మంది రాష్ట్ర విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంక్‌లు సాధించారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా టాపర్ సర్టిఫికెట్లు అందుకున్నారు. శనివారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన 'కౌశల దీక్షాత్ సమరోహ్' వేడుకలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పి.మధులత (ఆర్ అండ్ ఏసీ టెక్నీషియన్), డి.వందన (పెయింటర్ జనరల్), ఎస్.యామిని వరలక్ష్మి (వుడ్ వర్క్ టెక్నీషియన్) సత్కారం పొందారు. నైపుణ్య శిక్షణ పొందిన విద్యార్థులు.. ముఖ్యంగా ట్రేడ్ టెస్ట్‌ల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించేందుకు ఏటా 'కౌశల్ దీక్షాత్ సమరోహ్' వేడుకను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఆల్ ఇండియా ఐటీఐ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. దేశ, విదేశీ కంపెనీలతో కలిసి విద్యార్థుల్లో నైపుణ్యం పెంపునకు కృషిచేస్తామని చెప్పారు.

# ఆటోడ్రైవర్ల సేవలో చంద్రన్న

- వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు
- నష్టపోకూడదనే పథకంతో నగదు జమ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మన్యం జిల్లా పార్వతీపురం(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షే మం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి శ్రీకారం చుట్టింది. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరైన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించి అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున నిధులు విడుదల చేసిన వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్రంలో 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి చేకూరింది అన్నారు. సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించి. ప్రభుత్వం రూ.436కోట్లను కేటాయించింది. నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకుల కంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుం టే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారని అన్నారు.

### హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి చేకూర్చాం

ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదని, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సీఎం స్పష్టం చేశారని చెప్పారు. గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో




ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదు ర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యే ది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టె క్కించింది. రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేప ట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని తెలిపారు. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్ద మొత్తంలో ఉపశమ నం కలిగించాలని అన్నారు. దీంతో ఆటోలు, క్యాబ్‌లపై పెద్ద ఎత్తున భారం తగ్గిందని అన్నారు.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే అధికారులను కలిసి నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసిందని. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లిం గ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. విని యోగించుకోవాలని సూచించారు. లబ్ధిదారులు తప్పనిసరిగా ఏపీలో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయచంద్ర, కూటమి నాయకులు కార్య కర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వేడి గంజి పడి చిన్నారులకు గాయాలు

# సీఎం చంద్రబాబు ఆవేదన

- మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం
- విశాఖలో ఆలయం వద్ద అన్నదానంలో దుర్ఘటన

అమరావతి (చైతన్యరథం): విశాఖ సీతంపేటలోని బెల్లం గణపతి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. దుర్గాదేవి మండపం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనలో చిన్నారులకు ఎలాంటి ఆపద లేదని కలెక్టర్ తెలిపారు. మొత్తంగా 20 మంది చిన్నారులను ఆస్పత్రికి తీసుకెళ్లామని.. ఆరుగురు చిన్నారులకు గాయాలు కొంచెం ఎక్కువగా ఉండడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇక స్వల్పంగా గాయాలైన పిల్లలకు ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశామని వెల్లడించారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని... ఎలాంటి ప్రాణాపాయం లేదని అధికారులు చెప్పారు.

శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్దఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ క్రమంలో వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుని మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. అక్కడున్న వారంతా వెంటనే బాధితులను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

## ప్రకాశం జిల్లాలో 11,356 మంది లబ్ధిదారులు




- ఖాతాల్లో రూ.17.3 కోట్ల నగదు జమ
- ఒంగోలులో ప్రారంభించిన మంత్రి ఆనం

ఒంగోలు(చైతన్యరథం): ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభం సందర్భంగా ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలులో మెగా ర్యాలీ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాను ధరించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15,000 ఆర్థిక సహాయం అందిస్తు న్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పేద, మధ్యతరగతి జీవనోపాధికి తోడ్పడే సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025-26 సంవత్సరానికి ఆటో డ్రైవర్ సేవలో ప్రకాశం జిల్లా మొత్తం 11356 మంది లబ్ధిదారులకు 17.3 కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

## ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- రవాణా రంగ అభివృద్ధికి చర్యలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ(చైతన్యరథం): ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆటోడ్రైవర్ల సేవలను గౌరవిస్తూ విజయవాడలోని బసవ పున్నయ్య స్టేడియంలో నిర్వహించిన "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు లోకేష్, మాధవ్‌లు ఆటోడ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్నారు.

వేదికపై ఆటోడ్రైవర్ సేవకు ప్రతీకగా మూడు ఆటోలు ప్రదర్శించగా లబ్ధిదారులైన ఆటోడ్రైవర్లతో కలిసి నేతలు కూర్చొని ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రవాణా రంగ అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.


# ఏడాదిన్నరగా పేదల సేవలో ప్రభుత్వం

- ఇప్పుడు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం
- హోంమంత్రి వంగలపూడి అనిత



విజయనగరం (చైతన్యరథం): గత ఏడాదిన్నరగా పేదల సేవలో తరిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు ఆటో డ్రైవర్లకు ఇవ్వని హామీని కూడా అమలు చేసి వారి కష్టాలు తీరుస్తోందని రాష్ట్ర హోంమంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయనగరంలో శనివారం నిర్వహించిన ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విజయనగరం జిల్లాలో ఆటోడ్రైవర్ల కోసం విడుదల చేసిన రూ.3 కోట్ల 38 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఆటోడ్రైవర్లకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు నష్టపోతారన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలుతో ప్రజల చేత సూపర్ హిట్ అనిపించుకుంటున్న ప్రభుత్వం.. ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా ఆటోడ్రైవర్లకు సేవలో పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విజయనగరం జిల్లా పరిషత్ అతిథి గృహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఆటోలో ప్రయాణించా నని తెలిపారు. కష్టానికి, శ్రామికశక్తికి ప్రతిరూపమైన ఖాకీ షర్టు వేసుకోవడం గౌరవంగా అనిపించిందన్నారు. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, జిల్లా కలెక్టర్ రామ్ సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి




- ఆటోడ్రైవర్ సేవలో పథకం మంచి నిర్ణయం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- ఏలూరు జిల్లాలో రూ.15.98 కోట్లు జమ

ఏలూరు/నూజివీడు(చైతన్యరథం): నూజివీడులో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఖాకీ డ్రెస్ ధరించి పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం నుంచి సభాస్థలికి భారీఎత్తున ఆటోలతో ర్యాలీగా ఆటోను స్వయంగా నడిపి సభా స్థలిగా చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వెనుకవైపు నంద నంతోటలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటోడ్రైవర్లకు సన్మానం చేసి నూజివీడు నియోజక వర్గంలో 1996 మందికి రూ 2.99 కోట్ల చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్రం, ప్రతి నియోజకవర్గం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఒక పండుగ వాతావరణంలో జరిగాయని, ప్రతి ఆటోడ్రైవరు ఇంటికి వెలుగులు నింపాయని అన్నారు. గత ప్రభుత్వం 10 వేలు చొప్పున 2.30 లక్షలు మందికి రూ 230 కోట్లు మాత్రమే ఇచ్చారని, మన ప్రజా ప్రభుత్వం 15 వేలు చొప్పున 2.91 లక్షలు మందికి రూ.436 కోట్లు అందజేస్తామని తెలిపారు. ఆటోడ్రైవర్ల గ్రీన్ ట్యాక్స్ నుంచి వెసులుబాటు కల్పించి ఆదుకున్నామన్నారు. ఇంకా అర్హులు ఉంటే సంబంధిత ధృవపత్రాలతో సచివాలయంలో నమోదు చేసుకోవాలని చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ ప్రకటించ చారని దీనివల్ల ఆటో డ్రైవర్ల సోదరులకు కొత్త ఆటో కొనుగోలు చేసుకుంటే రూ.24 వేలు వరకు తగ్గుతుందని, అలాగే స్పేర్ పార్ట్స్, కుటుంబ అవసరాలకు ఏది కొనుగోలు చేసినా జీఎస్టీ ద్వారా మనకు కొంత ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజయవాడ ఆర్టీసీ జోన్ 2 చైర్మన్‌రెడ్డి అప్పల నాయుడు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఉప రవాణా కమీషనరు కరీం, కమర్షియల్ టాక్స్ సహాయ కమిషనర్ శ్రీని వాసరావు మండల వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష,పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, పురపాలక సంఘం కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబసభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ వైద్యుల డిమాండ్ల పరిష్కారానికి సిద్ధం

- *సీఎంతో చర్చిస్తా... విధుల్లో చేరండి*
- *మంత్రి సత్యకుమార్ యాదవ్*

అమరావతి (చైతన్యరథం): పీహెచ్‌సీ వైద్యుల డిమాండ్లను పరిష్కరించేందుకు కూటమిప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆమోదయోగ్యమైన డిమాండ్ల విషయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు. పీజీ ఇన్ సర్వీస్ కోటా కింద 15 శాతం సీట్లను అన్ని స్పెషాలిటీల్లో 2029-30 విద్యా సంవత్సరం వరకు కొనసాగించాలని, టైం బౌండ్ ప్రమోషన్లు, నోషనల్ ఇంక్రిమెంట్లు, ఇతర ఆర్థికపరమైన డిమాండ్లను నెరవేర్చాలని, ఆసుపత్రులకు దూరంగా ఉంటూ.. గత నెల 28 నుంచి పీహెచ్సీ వైద్యులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులతో శనివారం రాత్రి అత్యవసరంగా సమావేశమయ్యారు.

*కమిటీ 103 పోస్టులే అవసరమని చెప్పినప్పటికీ...*

తాజా పరిణామాలపై మంత్రికి అధికారులు వివరించిన ప్రకారం పీజీ ఇన్ సర్వీస్ కోటా అమలు ఎలా ఉండాలన్నదానిపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ 2025-26 సంవత్సరానికి సంబంధించి బోధనాసుపత్రుల్లో 100 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 3 మాత్రమే ఉన్నాయని తెలిపిందన్నారు. దీని ప్రకారం 103 పోస్టులకు సంబంధించి మాత్రమే ఇన్ సర్వీస్ కోటా ఈ ఏడాదికి అమలు చేయాలి. కానీ, వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు ఉదారంగా వ్యవహరించినందున 190 మంది ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు పొందుతున్నారు

ప్రస్తుత గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది నవంబరులో 327 మంది, 2026 నవంబరులో 450 మంది, 2027 నవంబరులో 312 మంది చొప్పున ఇప్పటికే చదువుతున్న పీజీ (పీహెచ్సీ వైద్యులు)లు విధుల్లోకి వస్తారు. వాస్తవానికి జీరో వేకెన్సీ విధానంలో ఖాళీ అయిన పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేస్తున్నందున ఖాళీలు ఉండడంలేదని అధికారులు వివరించారు.

*సీఎంతో చర్చిస్తా*

పీహెచ్సీ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఇన్‌సర్వీస్ కోటా, ఉద్యోగ సర్వీస్ డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా, సానుభూతితో వ్యవహరించాలని కృతనిశ్చయంతో ఉందన్నారు. టైం బౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్ల గురించి చర్చించి, ప్రభుత్వానికి సిఫారసులు చేసేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీ వేశామని తెలిపారు. ఆమోదయోగ్యమైన డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

# కార్మికుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

- ఆటోడ్రైవర్ల సేవలో పథకంతో లబ్ధి
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- నెల్లూరులో భారీగా ఆటో ర్యాలీ
- 17406 మందికి రూ.26 కోట్లు జమ




నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు నగరం పసుపుమయమైంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటోడ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. మినీ బైపాస్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుంచి స్టోన్‌హౌస్‌పేట వరకు ర్యాలీ జరిగింది. అనంతరం నెల్లూరులోని స్టోన్ హౌస్ పేట, లక్ష్మీపురంలోని ఎస్‌బిఎస్ కళ్యాణ మండపంలో రవాణాశాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరై పథకాన్ని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు అన్ని కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రూ.10 లక్షల కోట్లకు వడ్డీలతో పాటు అసలు చెల్లిస్తూ పథకాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మొత్తం మీద 3.12 లక్షల దరఖాస్తులు రాగా స్క్రూట్నీ అనంతరం 2,91,000 మందిని అర్హులుగా ప్రకటించి వారికి రూ.15 వేల చొప్పున ఒకేసారి రూ.435 కోట్లు వారి ఖాతాలలోకి జమ చేయడం జరిగిందన్నా రు. నెల్లూరు జిల్లాలో 17,406 మంది డ్రైవర్లకు 26కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. కార్మికుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని, పథకంతో వారికి మేలు జరుగు తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అర్హత ఉండి రానివారి కోసం సచివాల యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడంతోపాటు హెల్ప్‌లైన్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చందర్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, 9వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి బాలాజీ, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, సిటీ తెలుగు మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి, డివిజన్ ప్రెసిడెంట్లు, డ్రైవర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

### ఈ సాయం ఉపయోగపడుతుంది

మాట్లాడుతూ తనకి ఇద్దరు పిల్లలు. నెలకు రూ.10 వేలు ఆదాయంతో బతుకుతున్నాం. ఆటో మరమ్మతులకు వచ్చినా లేదా ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసమో ఇబ్బందులు పడడం జరిగేది. రాష్ట్ర ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి సంవత్సరానికి రూ.15 వేలు చాలా సహాయ పడుతుంది. ఈ అవకాశం కలిగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

- షేక్ బాషా(54), లబ్ధిదారుడు, జాకీర్ హుస్సేన్‌నగర్

### ప్రభుత్వ సాయాన్ని మరువలేం

తాను 1985 నుంచి ఆటోను నడుపుతున్నా. ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాడుగులకు తగ్గడం వల్ల ఆదాయం తగ్గింది. నెలకు 12 వేల దాకా వస్తుంది. మరమ్మతులతో కొద్దిగా కష్టంగా ఉండేది. అటువంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి 15 వేలు ఇవ్వడం మేలు చేకూర్చింది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మొదలుకుని చిన్న చిన్న రిపేర్లు వరకు ఏం చేయాలంటే ఇబ్బం దిగా ఉండేది. ప్రభుత్వం చేసిన సహాయం మరువలేం.

- కె.రమేష్‌బాబు(55), లబ్ధిదారుడు, సెట్టిగుంట రోడ్డు

## ఆటో నడిపిన మంత్రి నిమ్మల రాజమండ్రిలో ఆటోడ్రైవర్ సేవలో ప్రారంభం

### చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



రాజమండ్రి(చైతన్యరథం): ఆటోడ్రైవర్ సేవలో భాగంగా నగ రంలోని కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పాలా భిషేకం చేశారు. అనంతరం ర్యాలీల ఆనం కళావేదిక వరకు స్వయంగా ఆటో నడిపారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తుం దని తెలిపారు. గత ప్రభుత్వంలో 2.61 లక్షల మందికి 261.51 కోట్లు మాత్రమే అందిస్తే, మేము అదనంగా మరో 30 వేల మందికి ప్రయోజనం కలిగించి రూ.175 కోట్ల అదనంగా అందిస్తు న్నాం. గత ప్రభుత్వం ఒక చేత్తో రూ.10 వేలు ఇచ్చి.. మరో చేత్తో గుంతల రోడ్లతో రిపేర్లు, ఫైన్స్, ట్యాక్స్‌లు, డీజిల్ ధరలు పెంపుతో ఏడాదికి లక్ష గుంజుకున్నారు. గుంతల రోడ్లతో ఆటోలు, వాహనాలు దారుణం గా దెబ్బ తినేవి. పాత వాహనాలపై గత ప్రభుత్వంలో 20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను కుదించి, రూ.3 వేలకు తగ్గించి వాహన దారులకు పెద్ద మొత్తంలో ఉపశమనం కలిగించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతు లు చేపట్టి వాహన సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. తూర్పుగోదావరి జిల్లాలో 11,915 మంది ఆటోడ్రైవర్ సేవలో భాగంగా రూ. 17,87, 25,000 ఆర్థిక సహా యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి, సభాధ్యక్షులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీని వాస్, జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్, జిల్లారవాణా అధికారి ఆర్.సురేష్, ఆటోడ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆటోడ్రైవర్ల జీవనాధారానికి భరోసా

- జగన్‌రెడ్డి పాలనలో వారికి కష్టాలు
- కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది
- విజనరీ నాయకుడు చంద్రబాబు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




గాజువాక(చైతన్యరథం): పట్టణంలోని 71వ వార్డు కృష్ణదేవరా య కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వినూత్నంగా ఆటో నడుపుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ డ్రైవర్లు పెద్దఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఆటో డ్రైవర్ల సంక్షే మం కోసం ఆయన చేసిన కృషిని కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆటో యూనియన్ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు వివరించాను. ఆ ప్రతిఫలం ఇవాళ కనిపిస్తోంది. ఆటో సోదరుల కు సంవత్సరానికి రూ.15 వేలు అందించే 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని తీసుకు వచ్చారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్" మహాసభలో ఈ పథకాన్ని ప్రకటించడం, ఈరోజు ప్రారంభించడం నిజంగా చారిత్రాత్మక నిర్ణయం. ఇది టీడీపీ, కూటమి ప్రభుత్వా నికి కార్మికుల సంక్షేమంపై ఉన్న నిబద్ధ తకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సొంత ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లను గుర్తించి మొత్తం 2,90,234 మందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం రూ.435.35 కోట్ల నిధులు కేటాయించడం విశేషం. ఒక్కో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. ఇందులో 2.64 లక్షల ఆటోడ్రైవర్లు, 20, 072 ట్యాక్సీ డ్రైవర్లు, 6,400 మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు లబ్ధిదా రులుగా ఉన్నారు. ఈ పథకం వల్ల మన గాజువాకలో సుమారుగా 12000 ఆటో సోదరుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగ నుందని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీ ఇవ్వక పోయినా ఆటో డ్రైవర్ల సమస్యలను సీరి యస్‌గా తీసుకుని వారి కోసం పథ కం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గత జగన్ రెడ్డి పాలనలో ఆటో డ్రైవర్లు తీవ్ర నిర్లక్ష్యా నికి, అవమానానికి గురయ్యారు. ఇంధన ధరల పెరుగుదల, పన్నుల భారాలు, జరిమానాల ఒత్తిడి, పోలీసుల వేధింపులు ఇవన్నీ కలసి వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం వారిని ఆదుకునే దిశగా ధైర్యవంతమైన అడుగు వేసింది. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు..ఆటో సోదరుల జీవన ప్రమాణాలను మార్చే సంక్షేమ విప్లవానికి నాంది అన్నారు.

## విశాఖలో ఆటోడ్రైవర్ సేవలో ప్రారంభం

### పాల్గొన్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

విశాఖపట్నం(చైతన్యరథం): చిల్డ్రన్ ఏరినలో ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. విశాఖ సర్క్యూట్ గెస్ట్ హౌస్ నుంచి చిల్డ్రన్ ఏరిన వద్దకు వారు ఆటోలో వచ్చారు. ఆటోడ్రైవర్ సేవలో ఈ పథకం ద్వారా రాష్ట్రం లో 2.90 లక్షల మంది ఆటో, ఆటో క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు 436 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లకు వైసీపీ హయాంలో రూ.10 వేలు ఇస్తే..మేం ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు ఇస్తున్నాం. ఎన్నికల్లో చెప్పనవి కూడా చేస్తున్నాం. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నా రు. మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం లేదు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మిస్తాం. మెడికల్ కాలేజీలపై వైసీపీ రాజకీయం చేస్తుందని మండిపడ్డారు.



చైతన్యరథం

# శ్రమ జీవికి ప్రభుత్వం చేయూత

- ఆటోడ్రైవర్లకు సాయంతో మేలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్
- తిరుపతిలో ఆటోడ్రైవర్ల సేవలో ప్రారంభం



తిరుపతి(చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రెవెన్యూ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లాలో ఆటో డ్రైవర్ల ఖాతాల్లో నగదు జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వం చేయూతను అందించాలన్న ఉద్దేశంతో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమా న్ని విజయవాడలో ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. తిరుపతి జిల్లాలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో అర్హులైన 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమా నులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.21,56కోట్ల ఆర్థిక సహాయాన్ని వారి ఖాతాలలో జమ చేశామన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. ఈ పథకం ద్వారా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లకు రూ.436 కోట్లు జమచేసినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా తమ ప్రభుత్వం రూ.15 వేలు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు ఈ పథకం కోసం ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఇస్తోందని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో రూ.10 వేలు ఇస్తూనే ఫైన్ల ద్వారా రూ.20 వేలు దోపిడీ చేసిందన్నారు. అంతే కాకుండా పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్‌పై ఏడాదికి రూ.36 వేలు భారం మోపిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై విపరీతంగా చలాన్లు రాసి వేధించడమే కాకుండా రోడ్డు టాక్స్ లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం జలగలా పీల్చేశారన్నారు. కానీ తమ కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు ఎలాంటి వేధింపులు లేవని, రోడ్ టాక్స్ లు, గ్రీన్ టాక్స్ లు లేవని, కార్మికుల, కర్షకుల పక్షపాత ప్రభుత్వంగా నేడు రాష్ట్రంలో సుపరి పాలన సాగిస్తోందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఆటోడ్రైవర్ సేవలో పథకం వర్తింపచేస్తామన్నారు. 2014 సంవత్సరంలో నాటి చంద్రబాబు ప్రభుత్వం లైఫ్ టాక్స్ ఎత్తివేసి ఆటోడ్రైవర్ లకు మేలు చేసిందన్నారు. తిరుపతిలో 11 కొత్త హెూటళ్లు ప్రారంభం కానుందని తద్వారా ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్లకు మరింత లబ్ధి కలగనుందన్నారు. ఈ సందర్భంగా అటో డ్రైవర్ సేవలో పథకం కింద తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు రూ.21.56 కోట్ల మెగా చెక్కును మంత్రి లబ్ధిదారులకు అందించారు. ఆటోడ్రైవర్ ఎ.జయకుమార్ ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా ఆటోడ్రైవర్ ఏ.లత మాట్లాడుతూ గృహిణిగా ఉంటూ డ్వాక్రాలో మూడున్నర లక్షల రూపాయాల ఋణంతో ఆటోను కొనుగోలు చేసి జీవిస్తున్నా. ఈ సాయం తమకు మేలు చేకూ రుస్తుందన్నారు. మరో ఆటో డ్రైవర్ ఖాదర్ బాషా మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఈ పథకం తమ ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, హస్తకళల అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర నాయిబ్రాహ్మణ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, తిరుపతి మునిసిపాలిటీ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, రీజనల్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ బి.కృష్ణవేణి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, ఆర్టీవో మురళీమోహన్, ఎంవీఐలు వివి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, అతిక, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు ఎం.ప్రసాద్ వర్మ, మోహన్‌కుమార్, ఆంజనేయ ప్రసాద్, రమణ నాయక్, వాహన యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆటోడ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలిచ్చాం.. అమలు చేసి చూపిస్తున్నాం



- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- గత ఐదేళ్లు ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడ్డారు
- కూటమి ప్రభుత్వం వారికి మేలు చేసింది
- నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ప్రారంభం
- పాల్గొన్న ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

నర్సీపట్నం(చైతన్యరథం): ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి వారి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టంచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా, ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నర్సీపట్నం లో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమా నికి ముందు అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్ ఆటో నడిపారు ఆటోలో ఆర్టీవో కార్యాలయం నుంచి సభా ప్రాంగణం వరకు అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ ప్రయాణించారు. అనంతరం వేదికపై లబ్ధిదారులకు చెక్కుల ను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఇందుకు ప్రభుత్వం రూ.436 కోట్లు కేటాయించింది, నర్సీపట్నం నియోజకవర్గంలో గొలుగొండ మండలంలో 301, నాతవరం మండలంలో 377, నర్సీపట్నం పరిధిలో 450, మాకవరపాలెం మండలంలో 487 మందితో సహా మొత్తం 1615 మంది ఆటో డ్రైవర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జగన్ అసెంబ్లీకి రాకుండా ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోయారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగా లను భర్తీ చేశాం. చంద్రబాబు మాత్రమే డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత దక్కించుకున్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనకాపల్లి జిల్లాకు, ముఖ్యంగా నర్సీపట్నం నియోజకవర్గానికి ఉద్యోగాల కేటాయింపులో పెద్దపీట వేశామని అన్నారు. అనకాపల్లి జిల్లాకు మొత్తం 704 ఉద్యోగాలు మంజూరు కాగా అందులో ఒక్క నర్సీపట్నం నియోజక వర్గానికే 171 ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.

**టీడీపీ హయాంలో అభివృద్ధి**

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నర్సీపట్నంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు ఆసుపత్రులు వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నర్సీపట్నంలో మెడికల్ కళాశాలకు జీవో ఇచ్చినా చంద్రబాబు కట్టలేదని సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేస్తున్నారు. 2022లో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా అసలు నర్సీపట్నంలో మెడికల్ కళాశాల మంజూరు కాలేదని అధికారికంగా సమాధానం వచ్చింది. అందుకు సంబంధించిన పత్రాలను సభలో ప్రదర్శించాం. తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారు లను ఆదేశించారు. తాను నర్సీపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, గత ఏడాది తన నిధుల నుంచి రూ.115 కోట్లు కేటాయించానని, ఈ ఏడాది మరో రూ.100 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ సూర్యచంద్ర, అధికారులు, నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# 57.11 లక్షల మందికి వైద్యపరీక్షలు

- ముగిసిన 'స్వస్థ్ నారీ' వైద్యశిబిరాలు
- ప్రథమస్థానంలో కోనసీమ జిల్లా
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్

అమరావతి(చైతన్యరథం): స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ నినాదంతో రాష్ట్రంలో గతనెల 17 నుంచి గురువారం వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా 57.11 లక్షల మంది మహిళలు, చిన్నారులు వైద్యసేవలు పొందారు. కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు 26 జిల్లాల్లో కలిపి 16 రోజులపాటు 25,192 వైద్యశిబిరాలు నిర్వహించినట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రధాని నరేంద్ర మోదీ పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించినందు వల్లే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ పరీక్షలు జరిగాయని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ..శక్తివంతమైన కుటుం బం స్ఫూర్తితో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించిన శిబిరాల ద్వారా ప్రధానంగా బీపీ నిర్ధారణ పరీక్షలు 12,01,657 మంది, మధుమేహ పరీక్షలు 11,42,001, హిమోగ్లోబిన్ 9,70,386, టీబీ 2,69,655, సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు 37,561 మంది చొప్పున చేయించుకున్నారు. ఓరల్ క్యాన్సర్ 6,36,949 మంది, బ్రెస్ట్ క్యాన్సర్ 3,61,083, సర్వైకల్ క్యాన్సర్ 2,43,933 మందికి చొప్పున వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. మరికొందరికి ఇతర పరీక్షలు జరిగాయి. 83,451 మంది చిన్నారులకు టీకాలు వేశారు. ఈ వైద్యశిబిరాల్లో 10,225 మంది రక్తదానం చేశారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్డుల ను 1,73,685 మందికి పంపిణీ చేశారు. సూపర్ స్పెషాల్టీ వైద్యుల ద్వారా ఈ పరీక్షలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. శిబిరాల నిర్వహణలో కోనసీమ (3603), వెస్ట్ గోదావరి (3237) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయి. గతనెల 17న ప్రధాని మోదీ మధ్యప్రదేశ్‌లో 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' నినాదంతో వైద్య శిబిరాలు ప్రారంభిం చారు. ఆరోజు నుంచే రాష్ట్రంలో ప్రారంభమైన పరీక్షలు గురువారంతో ముగిశాయి.

# ఆటో డ్రైవర్ల సేవలో రూ.15 వేలు

# డ్రైవర్ల పెన్నిధి చంద్రన్న... డ్రైవర్ల ద్రోహి జలగన్న

- **ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ అమలు చేసిన కూటమి ప్రభుత్వం**
- **రూ.436 కోట్లు ఖర్చు చేసి 2.90 లక్షల మందికి రూ.15 వేలు ఆర్థిక సాయం**
- **గత వైసీపీ ప్రభుత్వంలో వేధింపులు, బెదిరింపులతో ఆటో డ్రైవర్లకు అవస్థలు**
- **రూ.10 వేలు ఇచ్చి రూ.వేలకు వేలు గుంజుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం**
- **కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు మెరుగైన సంక్షేమం అమలు**



సంక్షేమం అంటే పేద వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా వారిని ఉన్నతిలోకి తీసుకొచ్చి అభివృద్ధి వైపు ఆ కుటుంబాలు పయనింపజేసేలా చేయడం. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమం అందజేస్తూనే రాష్ట్ర అభివృద్ధి దిశగా కృషి చేస్తోంది. నిరుపేదలు, మహిళల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేసి చూపించింది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసింది. తాజాగా పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ, పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం వంటివి అమలు చేస్తూ... ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలిచేందుకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తోంది. ఎన్నికల ముందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆటో డ్రైవర్లు వచ్చి కలిసి వారి ఆవేదన వెలిబుచ్చారు. డీజిల్ ఛార్జీలతో, నాసిరకం మద్యంతో, రహదారులు బాగోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు న్యాయం చేయాలని విన్నవించారు. అధికారంలోకి వచ్చాక మంత్రి నారా లోకేష్ కృషితో ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేస్తోంది. దాదాపు రూ.436 కోట్లు ఏటా ఆటో డ్రైవర్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

## 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు జమ

రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలో ప్రారంభించారు. రాష్ట్రంలోని 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరానికి రూ.15,000 మొత్తంగా అందించేందుకు రాష్ట్ర కేబినెట్ రూ.436 కోట్ల నిధులను కేటాయించింది. ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్ల జీవనోపాధిని బలోపేతం చేస్తూనే వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.

8 ఏళ్లు దాటిన ఆటోలకు గ్రీన్ ట్యాక్స్ సడలింపుతో... ఏటా ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.13,500 వరకు ఆదా అవుతుంది. అన్న క్యాంటీన్ల నిర్వహణతో ఆటో డ్రైవర్లకు రోజూకు రూ.15 తోనే మూడు పూటల భోజనం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1400 కోట్లు ఖర్చు చేసి గుంతల రహదారులను కూటమి ప్రభుత్వం బాగు చేసింది.ప్రస్తుతం ఎక్కడా గుంతల రోడ్లతో ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు లేవు. ఆటో డ్రైవర్లకు గత ప్రభుత్వంలో మాదిరి పోలీసుల వేధింపులు లేవు. ప్రశాంతంగా ఆటో డ్రైవర్లు వారి వారి గమ్యస్థానాలకు చేరుకునేలా కూటమి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించింది. ఆటో డ్రైవర్లకు పెద్దన్నలా చంద్రన్న నిలుస్తూ... ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు.

## అరకొరగా ఇచ్చి మమ అనిపించిన జగన్

2019 ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 24 నెలల వరకు అంటే రెండేళ్ల పాటు వారి సంక్షేమం గురించి జగన్ రెడ్డి పట్టించుకోలేదు. ఎన్నికలు వస్తున్న తరుణంలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన చేశాడు. దాదాపు 24 నెలల తర్వాత వాహన మిత్రపథకం ప్రారంభించి ఆటో డ్రైవర్లకు రూ.10,000 సహాయం అందించాడు. అయితేఆ పథకం కూడా అందరికీ అందలేదు. పథకం అమలులో అవకతవకలు, దుర్వినియోగాలు జరిగాయి. 2021లో అమలు చేసిన ఈ పథకం ద్వారా కేవలం 2.61 లక్షల మందికి రూ.260 కోట్లు మాత్రమే లబ్ధి కలిగింది. నవరత్నాల పేరుతో ప్రజలను నవమోసాలు చేసినట్టే... ఆటో డ్రైవర్లను జగన్ రెడ్డి తన పాలనలో పీడించుకు తిన్నాడు. కుడి చేత్తో రూ.10 వేలు అందజేసి ఎడమ చేత్తో రూ.50 నుంచి రూ.75 వేల వరకు ఆటో డ్రైవర్ల ద్వారా ఏడాదికి కొల్లగొట్టాడు. ఇలా ఆటో డ్రైవర్లనే కాకుండా పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను నాశనం చేశాడు. తన ఐదేళ్ల పాలనలో సమగ్రంగా అమలు చేసిన ఒక్క సంక్షేమ పథకం లేదు. ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కోతలు. అమ్మఒడి పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అని చెప్పి..చివరికి ఒక్కరికే రూ.13 వేలు అందజేశాడు. అన్నదాత సుఖీభవ పేరుతో మోసం చేశాడు. పెన్షన్ రూ.3 వేలు చేస్తానని చెప్పి రూ.250 పెంచుకుంటూ పెంచుకుంటూ ఐదేళ్లు సాగదీశాడు. పేదలకు పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసేశాడు. ఇలా అన్ని విధాలుగా పేద ప్రజలను పీడించుకు తిన్నాడు.

### జగన్ పాలనలో ఆటో డ్రైవర్లపై పడ్డ భారం

| ఆటో డ్రైవర్‌పై పడ్డ ఖర్చు | ఏడాదికి మొత్తం |
|---|---|
| డీజిల్ పై | రూ.14,000 |
| ఆటో రిపైర్లు, ఇతర పనులు | రూ.15,000 |
| పోలీసుల జరిమానాలు | రూ.10,000 |
| అన్న క్యాంటీన్ల రద్దుతో | రూ.20,400 |
| కల్తీ మద్యం ద్వారా | రూ.24,000 |
| మొత్తం: | రూ.83,000 |

### కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక లబ్ధి:

| అంశం | జగన్ హయాంలో | చంద్రబాబు హయాంలో |
|---|---|---|
| సంక్షేమం | రూ.10,000 | రూ.15,000 (5 వేలు అదనం) |
| లబ్ధిదారులు | 2.61 లక్షలు | 2.90 లక్షలు (29 వేల మంది అదనం) |
| అమలు | 24 నెలల తర్వాత | 15 నెలల్లోనే |
| మొత్తం ఖర్చు | రూ.260 కోట్లు | రూ.436 కోట్లు (రూ.176 కోట్లు అదనం) |
| డీజిల్ ధరలు | రూ.10 నుంచి రూ.20 పెంచాడు | రూ.2 తగ్గింపు |
| అన్న క్యాంటీన్లు | రద్దు చేశాడు | మళ్లీ పున: ప్రారంభించాం. |
| రహదారులు | గుంతల రహదారులను బాగు చేయలేదు | రూ.1400 కోట్లు ఖర్చు చేసి బాగు చేశాం. |

## ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చి రూ.83 వేలు కాజేసిన జలగన్న

వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చినట్టే ఇచ్చి వారి నుంచి ఏటా రూ.83 వేలు దోచుకున్నాడు. 2019మే నాటికి టీడీపీ ప్రభుత్వంలో రూ.70 ఉన్న డీజిల్ ధర వైసీపీ హాయంలో రూ.90 కి చేరింది. టీడీపీ హయాంలో రూ.15 కే మూడు పూటల భోజనం చేసే ఆటో డ్రైవర్లు... రోజుకు రూ.100 పైనే ఖర్చు చేసి భోజనం చేసే పరిస్థితిని అన్న క్యాంటీన్ల రద్దు చేయడం ద్వారా జగన్ రెడ్డి తీసుకొచ్చాడు. క్వార్టర్ మద్యం రూ.60కి లభించేది. దాన్ని రూ.160 చేశాడు. పోలీసుల జరిమానాలతో వేధింపులకు గురిచేశాడు. గ్రీన్ ట్యాక్స్ 2019 కి ముందు రూ.5 కోట్ల వసూళ్లు ఉంటే... వైసీపీ హయాంలో రూ.100 కోట్ల వరకు వసూళ్లు చేశారు. అధ్వాన్న రహదారులపై ప్రయాణాలతో ఆటోలు నెలకు ఐదు, ఆరుసార్లు షెడ్డుకు తీసుకెళ్లి రిపేర్లు చేయాల్సిన పరిస్థితిని కల్పించాడు. ఇలా అన్ని విధాల అడుగడుగు నా ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చానన్ని చెప్పి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఏడాదికి వారి నుంచి కాజేశాడు.

ఆటో డ్రైవర్లకు నిజమైన ఆర్థిక భరోసా కల్పించి వారి కుటుంబాలు ఆర్థికంగా వృద్ధిలోకి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేశారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించారు. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తూనే... వారిపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది నిజమైన సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని నిరూపించారు. పేద ప్రజలకు మరింత సంక్షేమం అందజేసి... రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

- ప్రవీణ్ బోయ
టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# ఆటో డ్రైవర్ల సేవలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**• అనకాపల్లిలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల**



అనకాపల్లి (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సేవలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వ్యాఖ్యానించారు. స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వం చేయూత... నెరవేరుతున్న మరో హామీ ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్‌కు ఏడాదికి రూ.15000 ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. స్థానిక అనకాపల్లి ఆర్వో ఆఫీస్‌లో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ పోర్టు డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, రాష్ట్రగవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కుటమీ నాయకులు, ట్రాన్స్ఫర్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ... సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ చేసిన ప్రభుత్వం మరో ముందడుగు ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఆర్థిక సాయం చేయడం శుభపరిణామమన్నారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా అమలు జరుగుతున్న ఉచిత బస్సు పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆటో డ్రైవర్లు మనో ధైర్యం కోల్పోకూడదనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు భరోసా కల్పించే ఉద్దేశంతో ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ఎంతో స్ఫూర్తిదాయకంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం అభినందనీయమన్నారు. ఏడాదికి రూ.15000 నేరుగా డ్రైవర్ కుటుంబం ఖాతాలో జమ చేయడం ఆర్థిక సహాయం మాత్రమే కాదని... అది జీవన భరోసా, ఆత్మగౌరవానికి గుర్తు అని అన్నారు. ఇది స్వయం ఉపాధిని ప్రోత్సహించే పథకమన్నారు. ఈ సహాయంతో డ్రైవర్ అప్పుల బారిన పడకుండా ఉంటారని, వారి పిల్లల చదువులకు కుటుంబ అవసరాలకు ఉపయోగపడొచ్చున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,90,669 డ్రైవర్లకు 436 కోట్ల రూపాయలు, అలాగే అనకాపల్లి జిల్లాలో మొత్తం 13,756 మంది డ్రైవర్లు గాను 20.62 కోట్ల రూపాయలు, అదేవిధంగా అనకాపల్లి నియోజకవర్గం 2032 మంది ఆటో డ్రైవర్ గాను 3,04,80,000 రూపాయాలు అదించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వయం ఉపాధితో మన జీవితాలు మెరుగుపరచుకోవాలని, ఆటో డ్రైవర్లు చేతుల మీదగా చెక్కును ఓపెన్ చేసి అనంతరం ఆటో డ్రైవర్ల కష్టనష్టాలు తెలుసుకుంటూ ఆటో డ్రైవ్ చేసుకుంటూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డ్రైవర్ల సంక్షేమానికి చరిత్రాత్మక నిర్ణయం

**•ఆటో డ్రైవర్ సేవలో పథకం కూటమి ప్రభుత్వానికి సాధ్యం : ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'ఆటో డ్రైవర్ల సేవా' పథకం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్, రవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ జి. లక్ష్మీశా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న మరో కీలక నిర్ణయం చరిత్రాత్మకమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం ఇప్పుడు డ్రైవర్ల కోసం 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని ప్రవేశపెట్టడం నిజంగా అభినందనీయమని ఆయన తెలిపారు. పథకం ప్రారంభం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ.436 కోట్ల నిధులను నేరుగా ఖాతాల్లో జమ చేయడం వల్ల. డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థికంగా నిజమైన ఊరటను కలిగించే కార్యక్రమం. గతంలో ఆటో డ్రైవర్లకు కేవలం సంవత్సరానికి రూ.10 వేలే ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు గత పాలకుల కంటే 50% ఎక్కువగా అంటే రూ.15 వేలు ఇస్తోంది. అంతేకాదు, లబ్ధిదారుల సంఖ్య కూడా 30 వేల మందికి పైగా పెంచారు. ఇది మాట ఇచ్చి చేసే పథకం కాదు – మాట ఇవ్వకపోయినా డ్రైవర్ల కష్టాలు గుర్తించి చేస్తున్న సాయం." అని ఎంపీ తెలిపారు.

# ప్రభుత్వ సాయంతో మురిసిన ఆటో డ్రైవర్

**• ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొన్న కూటమి నాయకులు... రాష్ట్రవ్యాప్తంగా ఆటోలతో ర్యాలీలు**



కాకినాడలో ఎమ్మెల్యే కొండబాబు



మడకశిరలో ఎమ్మెల్యే ఎం.ఎస్‌రాజు



కదిరిలో పాలాభిషేకం చేస్తున్న డ్రైవర్లు



కొవ్వూరులో ముప్పిడి వెంకటేశ్వరరావు



ముమ్మిడివరంలో దాట్ల సుబ్బరాజు



పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



మల్కిపురంలో చెక్కు అందజేస్తూ



పాణ్యంలో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



శ్రీశైలంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్



కడపలో డ్రైవర్లకు చెక్ అందజేత



మాచర్లలో డ్రైవర్లతో ఎమ్మెల్యే జూలకంటి



పెదకూరపాడులో భాష్యం ప్రవీణ్



గుడివాడలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



ధర్మవరంలో ఆటో డ్రైవర్లతో శ్రీరాం



బనగానపల్లెలో డ్రైవర్ల ర్యాలీ



కనిగిరిలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహ



కదిరిలో ఆటో డ్రైవర్ సేవలో



రాప్తాడులో మాజీమంత్రి పరిటాల సునీత

# అన్ని వర్గాలకు న్యాయం కూటమితోనే సాధ్యం

●ఇచ్చిన మాట కోసం స్త్రీ శక్తి అమలు చేస్తున్నాం

●ఆటో డ్రైవర్లు పెద్ద మనస్సుతో ప్రభుత్వానికి సహకరించాలి

●ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ, లీలా కృష్ణలు



మండపేట (చైతన్యరథం): అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత సమావేశంలో మున్సిపల్ కమీషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ఆకాశానికి ఎత్తేశారు. కూటమి ప్రభుత్వ గొప్పదనాన్ని కొనియాడటంతో పాటు గత ప్రభుత్వ వైఫల్యాలను నిశితంగా విమర్శించారు. దీంతో సభకు హాజరైన వారంతా ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ... రెండేళ్ల అనంతరం రిటైర్మెంట్ తర్వాత కూటమి కొలువులో ఏదో ఒక పదవి గ్యారంటీ అంటూ చమత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ సభను ఉద్దేశించి మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం ఆటో డ్రైవర్ లకు కాస్త ఇబ్బంది కలిగించే విషయమే అయినప్పటికీ వారు పెద్ద మనస్సుతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే ఆటో డ్రైవర్లు ఒక్కరూ బాధ పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని అమలు చేసి 15000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. లక్షల కోట్లు అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని కూటమికి అప్పగించినా దానిని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఆనాడు దివంగత ఎన్టీఆర్ 35 రూపాయలతో దేశంలో మొట్టమొదటి సారిగా పింఛను పథకం ప్రవేశపెడితే నేడు దానిని 4 వేలకు తీసుకువెళ్ళి అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుదన్నారు. దివ్యాంగులకు 6 వేలు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి 10 నుండి 15 వేలు ఇచ్చి దివ్యాంగుల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయాడన్నారు. మండపేట నియోజకవర్గంలో ఏడాదికి 192 కోట్లు పింఛన్లు నిమిత్తం ఖర్చుపెట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా అమరావతిని తిరిగి పటాలకు ఎక్కించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు పై నమ్మకంతో దేశ విదేశాలనుండి ఎన్నో కంపెనీలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నార్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రెట్టింపు నిధులు మంజూరు చేసి మన రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. కొన్ని మంచి పనులు చేసేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయని, వాటిని మంచి మనస్సుతో అర్థం చేసుకోవాలని ఆటో సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాహితమే ప్రభుత్వ హితం : జ్యోతుల నవీన్

●ఆటో డ్రైవర్లు రూ.15 వేలు అందించడం శుభపరిణామం



జగ్గంపేట (చైతన్యరథం): ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లు, రిక్షా వాహనదారులు, మ్యాక్సీ కారు, మోటార్ క్యాబ్ వాహనదారులకు ఆర్థిక సహాయం అందించడం శు భపరిణామమని కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. జగ్గంపేటలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో డ్రైవర్లు, రిక్షా వాహనదారులు, మ్యాక్సీ కారు, మోటార్ క్యాబ్ వాహనదారులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... అర్హులైన వాహనదారులందరికీ నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కానుందని ఆయన తెలిపారు. ఈ సహాయం వాహనదారుల కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని, ఇంకా మరిన్ని ప్రజాహిత పథకాలతో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, వాహనదారులు ఈ పథకాన్ని స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సహాయం వాహనదారుల కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని, ఇంకా మరిన్ని ప్రజాహిత పథకాలతో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, వాహనదారులు ఈ పథకాన్ని స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజలకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుతూ అభివృద్ధి దిశగా ఏపీ

●మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటోడ్రైవర్లకు రూ.4.08కోట్లు మంజూరు



మైలవరం (చైతన్యరథం): దార్శనికులు సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ, పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపిస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మైలవరంలో శనివారం నిర్వహించిన ర్యాలీకి ఆటో డ్రైవర్ల నుంచి అనూహ్యస్పందన లభించింది. మైలవరంలోని బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కార్యాలయం (తెలుగుదేశం పార్టీ కార్యాలయం) నుంచి నూజివీడు డౌన్ సెంటర్ వరకు రెండు కిలోమీటర్లకు పైగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆటోవాలాలతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వయంగా ఆటో నడిపి అందరినీ ఉత్సాహ పరిచారు. అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... 'ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు అనంతపురం సభలో ప్రకటించిన విధంగా 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్దిదారులైన డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున నేరుగా రూ.436 కోట్లు జమ చేశారు. గత ప్రభుత్వంతో పోల్చితే 50 శాతం ఎక్కువ ఆర్థిక సహాయం అందజేశారు. లబ్దిదారుల సంఖ్య కూడా 30 వేల వరకు పెరిగింది. ఈ పథకం మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోకుండా వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. భారీ గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుతో వాహనదారులకు ఉపశమనం కలిగింది. ముఖ్యంగా, రాష్ట్రంలోని రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి డ్రైవర్లకు గుంతల రోడ్ల సమస్య నుండి విముక్తి కలిగిందన్నారు.

# రాజమహేంద్రవరంలో ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభం

● మంత్రి నిమ్మలతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం కంబాల చెరువు చిరంజీవి పార్కు వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి నీటిపారుదల శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులు గన్ని కృష్ణ, యర్రా వేణుగోపాలరాయుడు, కాశి నవీన్, అత్తి సత్యనారాయణ, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వర్రే శ్రీనివాసరావు, ఉప్పులూరి జానకి రామయ్య, వై శ్రీనివాస్, మొకమాటి సత్యనారాయణ, శెట్టి జగదీష్, ఆటో డ్రైవర్లు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి వందలాది ఆటోలతో ర్యాలీగా బయలుదేరి ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన ఆటో డ్రైవర్లతో సేవలో పథకం ప్రారంభోత్సవ సభకు హాజరైయ్యారు. కంబాల చెరువు నుంచి ఆనం కళా కేంద్రం వరకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడుని ఎక్కించుకొని ఆటో నడిపారు. ఆనం కళా కేంద్రంలో జరిగిన సమావేశంలో మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి సంబంధించిన చెక్కును ఆటో డ్రైవర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం : బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఏపీ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,ఆర్డీవో పి. శ్రీకర్, ఆర్టీవో శ్రీనివాస్ కలిసి పాల్గొన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం నుండి సెయింట్ పాట్రిక్ స్కూల్ వరకు జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ఆటో నడిపి ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. భారతదేశంలోనే అధిక మొత్తంలో సామాజిక భరోసా పింఛన్లను మన ప్రభుత్వమే అందిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదు నిమిషాల్లోనే పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచిందన్నారు. అంతకుముందు మూడు నెలలు కలిపి రూ. 7 వేలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పింఛన్లతో పాటు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయని తెలిపారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు పేర్కొన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం గుర్ల మండలం గూడెం జంక్షన్ నుంచి గుర్ల సభావేదిక వద్దకు 500 ఆటోలతో ర్యాలీగా చేరుకున్నారు. ఈ ర్యాలీలో భాగంగా ఆయన ఆటో నడిపి అందరిలో జోష్ నింపారు. ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్రస్థాయిలో ప్రారంభించిన పథకంలో సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని ఎమ్మెల్యేతో పాటు కార్యక్రమానికి హాజరైనవారంతా తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలో 2,118 డ్రైవర్లకు సుమారు రూ.3.17 కోట్ల సాయం అందించామన్నారు. కూటమి ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమానికి రూ.15 వేలు వారి ఖాతాల్లో జమ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో అన్నకు అండగా కూటమి ప్రభుత్వం

**●హామీ ఇవ్వకపోయిన రూ.15వేలు చొప్పున రూ.436 కోట్ల సాయం**

**● పిడుగురాళ్లలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని**



గురజాల (చైతన్యరథం): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీల అమలులో భాగంగా రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం "స్త్రీ శక్తి" పథకం అమలు చేయడం వల్ల నష్టపోతున్నామని బాధపడుతున్న ఆటో డ్రైవర్ సోదరుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించడం శుభపరిణామమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శనివారం 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.15,000 చొప్పున మొత్తం రూ.436 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందజేస్తున్నారని అన్నారు. "ఆటో డ్రైవర్ల సేవలో" (స్వయంశక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వ చేయూత)పథకం కార్యక్రమాన్ని, గురజాల నియోజకవర్గ పరిధిలో పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన "ఆటో డ్రైవర్ల సేవలో" (స్వయంశక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వ చేయూత) కార్యక్రమంలో యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఏపీఎస్‌ఆర్టీసీ డిపో వరకు ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు.

# ఒకేరోజు ఆటోడ్రైవర్లకు రూ.436కోట్లు కొత్త చరిత్ర

**●వినుకొండ నియోజకవర్గంలోనే 1161 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.74 కోట్ల లబ్ధి**

**●జగన్ ప్రభుత్వంలో బాదింది ఎక్కువ ఇచ్చింది తక్కువ: చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు ఒకేరోజు రూ.436 కోట్లు సాయం అందించడం కొత్త చరిత్ర అన్నారు వినుకొండ ఎమ్మెల్యే చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. తమ నియోజకవర్గంలోనే 1161 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1.74 కోట్లు జమ చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తోంద న్నారు. వినుకొండలో ఆటోడ్రైవర్ల సేవలో పథకం ఉత్సాహంగా ప్రారంభమైంది. నరసరావుపేట రోడ్డులో ఎన్నెస్పీ కాల్వ కట్ట, బస్టాండ్ సెంటర్, స్తూపం సెంటర్ మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకు ఆటోల భారీ ర్యాలీతో ఈ కార్యక్రమానికి శ్రీకార చుట్టారు. చీఫ్‌విప్ జీవీ ఖాకీ చొక్కా ధరించి స్వయంగా ఆటో నడిపారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో లేకపోయినా ఉచితబస్సు ప్రయాణం వల్ల వారికి జరిగే నష్టం భర్తీకే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కరి రూ.15వేలు లబ్ధి చేకూరుస్తుంటే గత వైసీపీ పాలన లో కేవలం రూ.10 వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్ ధరలు అమాంతం పెంచి జేబులకు చిల్లుపెట్టారని విమర్శించారు. వేలాది రూపాయల జరిమానాలు, రోడ్ ట్యాక్సులు పెంచేసి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జలగల్లా జగన్‌రెడ్డి పీల్చేశారని, ప్రశ్నిద్దామంటే తప్పుడు కేసులతో వేధించే వారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబు ఆ పన్నులను రద్దు చేశారన్నారు. గుంతల రోడ్లు బాగు చేసి వారిని ప్రమాదాలు, మరమ్మతుల నుంచి కాపాడా రని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ , జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్లకు లైసెన్స్ ఇప్పిస్తాం**

ప్రభుత్వ సాయం అందుకోవడానికి డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరైన నేపథ్యంలో లేనివారికి అది వెంటనే ఇప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు చీఫ్‌విప్ జీవీ. నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేనివాళ్లు 2-3 వేలమంది ఉన్నారని వారందరికీ త్వరలో లైసెన్స్ వచ్చేలా చూస్తామన్నారు. 2014-19 మధ్య 4 వేలమందికి ఇలానే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించామన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా వినుకొండ నియోజకవర్గంలో 3-4వేలమంది డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నామని ఎల్ఎల్ఆర్‌కు రూ.460 డ్రైవర్లు చెల్లిస్తే మిగిలిన రూ.1260 శివశక్తి ఫౌండేషన్ చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.

# ఆటో డ్రైవర్ల సేవలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**● గుంటూరులో ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సేవలో ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. గుంటూరు నగరంలోని మార్కెట్ సిగ్నల్ జంక్షన్ నుండి రెవెన్యూ కళ్యాణ మండపం వరకు ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ తమిమా అన్సారీయా, ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు మన్నవ మోహన కృష్ణ, మల్లె ఈశ్వర్‌రావు, దేగల ప్రభాకర్, వద్రాణం హరిబాబు, హసన్ బాషా, మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కమిషనర్ పులి శ్రీనివాసులు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... "ఆటో డ్రైవర్లు ప్రజల నిత్యజీవితంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అందుకే మీ సేవలకు గౌరవం ఇవ్వడం ప్రభుత్వ ధర్మం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. "గతంలో ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోతారని తప్పుడు ప్రచారం చేశారు. కానీ నేడు చంద్రబాబునాయుడు అడగకుండానే ప్రతి ఆటో డ్రైవర్ ఖాతాలో సంవత్సరానికి రూ.15,000 జమ చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం పేదల పట్ల తనకు ఉన్న నిబద్ధతను చాటుకుంది. ఈ పథకానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.463 కోట్లు ఖర్చు చేస్తోంది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వివరించారు. అలాగే, "గత ప్రభుత్వంలా కల్తీ మద్యం, గంజాయి వలన యువత భవిష్యత్తు పాడైపోయే పరిస్థితి ఇప్పుడు లేదు. పిల్లలందరికీ విద్యా దీవెన అందిస్తోంది. ఇది నిజమైన కార్మిక-కర్షక ప్రభుత్వం. కష్టపడే ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలబడే ప్రభుత్వం కూటమిదే" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.

# ఆటో డ్రైవర్లు కూడా మన కుటుంబ సభ్యులే

## : ఎమ్మెల్యే రామాంజనేయులు



ప్రత్తిపాడు (చైతన్యరథం): ఆటో డ్రైవర్ అంటే మన కుటుంబ సభ్యుడే అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంలో ఆటో డ్రైవర్లు సేవలో కార్యక్రమం ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. అనంతరం ఆటోలతో ఎంపీడీఓ కార్యాలయం వద్దకు ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా రథ సారథులకు రెండు లక్షల తొంభై వేల ఆరు వందల అరవై తొమ్మిది మందికి లబ్ధిచెకురుతుందన్నారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లు ఖర్చు చేస్తుందని, ఆటో డ్రైవర్లు అంశం మ్యానిఫెస్టోలో లేకపోయినా వారి కుటుంబ బాధలు దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. ఈ పథకంపై వైసీపీ కావాలనే రధంతం చేస్తుందని, గతంలో జగన్ బటన్ నొక్కితే అవి ఎవరి ఖాతాలో పడ్డాయో తెలియదన్నారు. వైసీపీ పాలనలో రోడ్ల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారని, దీంతో రోడ్లపై గుంతులు ఏర్పడి డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. గ్రీన్ ట్యాక్స్ పేరుతో డ్రైవర్లను గత ప్రభుత్వం దోచుకుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని, సంక్షేమం, అభివృద్ధిని రెండింటిని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వారి కుటుంబాలు మరియు కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు తోడుగా కూటమి ప్రభుత్వం

గుంటూరు (చైతన్యరథం): ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా కూటమి ప్రభుత్వం చేపట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో పథకం" కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, గుంటూరు శాసనసభ్యురాలు గళ్ళా మాధవితో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇవ్వని హామీని కూడా ఆటో డ్రైవర్ల కోసం ఏడాదికి రూ.15000 ఆర్థిక సాయం అందించే గొప్ప సంక్షేమ పథకం ప్రారంభించడం శు భపరిణామమన్నారు.



# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక

**● సత్తెనపల్లిలో రూ.1266 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.90 కోట్ల చెక్కు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కన్నా**



సత్తెనపల్లి (చైతన్యరథం): ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా ఆటో నడుపుతూ ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా డబ్బులు పడ్డాయంటూ పలువురు ఆటో డ్రైవర్లు తమ ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గంలోని 1266 మంది లబ్ధిదారులకు కోటి తొంబై లక్షల 90 వేల రూపాయల చెక్కును అందజేశారు. సీఎం చంద్రబాబు, ఆటో డ్రైవర్లకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని దసరా కానుకగా అక్టోబర్ 4న అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు రూ.435 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంది. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వమని.. కార్మికుల పక్షపాతి చంద్రబాబు అని మరోసారి నిరూపితమైంది. అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుటంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడాల్సిన పరిస్థితులు ఉండేవి గుంతల రోడ్లు, కేసులు ఒకవైపు... వైసీపీ నేతల బెదిరింపులు, దౌర్జన్యాలతో ఆటో డ్రైవర్లు పడరాని పాట్లు పడ్డారని మండిపడ్డారు.

# సర్వేపల్లి సమగ్రాభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టీకరణ



సర్వేపల్లి, (చైతన్యరథం): ఎంత మంది ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా సర్వేపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ముత్తుకూరులో ఆటో డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జెన్‌కో రోడ్డుకూడలి నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్ల భారీ ర్యాలీతో శుభారంభం లభించింది. సభ జరుగుతుండగానే లబ్ధిదారుల అకౌంట్లలో నిధులు జమ కావడం ఆటో డ్రైవర్లలో ఆనందాన్ని రెట్టింపు చేసింది. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2,90,699 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్లు నేరుగా లబ్ధిగా అందాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకంలో అందుతున్న 10,000ను కూటమి ప్రభుత్వం 15,000కి పెంచి మరింత ఉపయోగపడేలా చేసింది. నెల్లూరు జిల్లాలో 17,406 మందికి 26.10 కోట్లు, ఒకే సర్వేపల్లి నియోజకవర్గంలోనే 2,651 మందికి 3.98 కోట్లు లబ్ధిగా అందాయి. లబ్ధిదారుల సంఖ్యతో పాటు ఆర్థిక ప్రయోజనం కూడా వైసీపీ హయాంతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్టు సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, జనసేన నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వ భావనకు నిదర్శనంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కూడా ఆటోల్లో ప్రయాణించి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక సభ కోసం చెట్లు నరకడం, ట్రాఫిక్ నిలిపేయడం లాంటి పరిస్థితులు ఉండేవని, ఇప్పటి ప్రజాపాలనలో ప్రజల మద్దతుతో, అడ్డంకుల్లేకుండా కార్యక్రమాలు సాగుతున్నాయని అన్నారు. ఇంతకు పైగా, పింఛన్ల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉన్నదని పేర్కొన్నారు. వృద్ధులకు, వితంతువులకు 4,000, దివ్యాంగులకు 6,000, మంచానికి పరిమితమైన వారికి 15 వేల వరకూ పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా సాగుతోందన్నారు. 2028 నాటికి పూర్తి ఆధునికతతో అందుబాటులోకి రాబోతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు కూడా యథాశక్తిగా కొనసాగుతున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో అనేక అరాచకాలు జరిగాయని, గ్రావెల్, మట్టి, క్వార్ట్జ్ లాంటి ఖనిజాలు దోచేసిన ఘటనలతో కోర్టుల్లోనే ఫైళ్లు లేచిపోయాయని ఆరోపించారు. ప్రజల మీద కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వంలో స్థానం లేదని స్పష్టంచేశారు.



# సీఎం చంద్రబాబు పాలనలోనే పేదలకు మేలు

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వెల్లడి, పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సిరి

కల్లూరు అర్బన్, (చైతన్యరథం): కోడుమూరు రోడ్ వై జంక్షన్ నుంచి బళ్ళారి చౌరస్తా ఫ్లై ఓవర్ సర్కిల్ వరకు "ఆటో డ్రైవర్ల కు సేవలో" భాగంగా భారీ ర్యాలీ జరిగింది. పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆటో ర్యాలీ అనంతరం ఎస్బిఐ కాలనీ, సుంకేసుల రోడ్ మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో "ఆటో డ్రైవర్ లకు సేవలో" పథకం ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ..సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. తెలిపారు. పేదల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తీపాటి నాగరాజు, కలెక్టర్ డాక్టర్ ఏ సిరి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జెడ్పీ సీఈవో నాసర రెడ్డి ,ఏపీ గొర్రెల పెంపకం చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ , రాష్ట ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు గారు, రాష్ట బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాస రావు, ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ జి నాగముని, రాష్ట వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ మంజునాథ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగరాజు నాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవధుల్లేని ఆనందం

నెల్లూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన "ఆటో డ్రైవర్ సేవలో" పథకంతో ఆటో డ్రైవర్ల ఖాతాల్లో నిధులు జమ కావడంతో నెల్లూరులో ఆటో డ్రైవర్లు ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. 47వ డివిజన్ గుప్తా పార్క్ సెంటర్లో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో



ఈ సంబరాలు ఘనంగా జరిగాయి. 30 ఆటోలు భారీ ర్యాలీగా పాల్గొని, స్వీట్లు పంపిణీ చేసి ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు.

# ఆనందంలో ఆటో డ్రైవర్లు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

అమరావతి, (చైతన్యరథం) : రాష్ట్రంలో ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన మరో హామీ శనివారం పండుగ వాతావరణంగా "ఆటో డ్రైవర్లు సేవలో" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించడంతో డ్రైవర్లు ఎంతో సంతోషంగా చంద్రబాబుకు జై జైలు పలికారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లిలో ఆటో డ్రైవర్లతో కలసి పాతర్ల రమేష్ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, చంద్రబాబు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన వివరించారు.

### వైసీపీ హయాంలో రాక్షసపాలన

జగన్ రాక్షస పాలనల్లో రాష్ట్రం ఎంతగానో నాశనం అయ్యిందని, దళితులపై అధిక దాడులు దౌర్జన్యాలు జరిగాయని కేంద్రమే స్పష్టం చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆరోపించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన ఒక నేర సామ్రాజ్యమని ఎన్సిఆర్బి నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. జగన్ హయాంలో ఇంతటి దుర్మార్గ పాలన ఏ దక్షిణాది రాష్ట్రాల్లో కూడా జరగలేదని, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే జగన్ పాలనలో దళితులపై అధిక దౌర్జన్యాలు జరిగాయని కేంద్రం స్పష్టంగా తెలియజేసిందని ఆయన తెలిపారు.

# ఆటో డ్రైవర్ల సేవలో అర్హులందరికీ ప్రయోజనం

దర్శి, (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం దర్శి లో ప్రారంభించారు. ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల కలిగి ఉన్న అర్హులైన డ్రైవర్ల అందరికీ ఈ పథకం వర్తిస్తుందని ఆమె వివరించారు. ముందుగా దర్శి పట్టణం, పొదిలి రోడ్డు లోని బ్రేక్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి అద్దంకి రోడ్డు లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు దర్శి నియోజకవర్గం లోని వందలాది ఆటోలతో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. తదుపరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో గొట్టిపాటి లక్ష్మీ ప్రశంగించారు.పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ -ామేపల్లి సీతారామయ్య, మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు నియోజకవర్గంలోని మండలాల పోలీస్, రెవిన్యూ, ఎంపీడీఓ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, మోడీ ఆంజనేయులు, కూరపాటి శ్రీనివాసరావు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, బిజెపి నాయకులు మాడపాకుల శ్రీనివాసరావు, తిండి నారాయణ రెడ్డి, జనసేన నాయకులు పుప్పాల పాపావు, నియోజకవర్గం లోని వివిధ హొదాల్లో ఉన్న టీడీపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.







# అట్టహాసంగా ఆటో డ్రైవర్ల సేవలో ప్రారంభం

రాప్తాడు, (చైతన్యరథం): ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఒక సంవత్సరానికి 15వేల ఆర్థిక సాయం అందిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళ్యాణదుర్గం రోడ్డులోని జొన్నా ఐరన్ మార్ట్ వద్ద నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ఆటోలో ఎక్కి కొద్ది దూరం ఆటో నడిపి డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని జేఎస్పీ ఫంక్షన్ హాల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతపురం జిల్లా మరియు రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### బనగానపల్లి సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడి



బనగానపల్లె, (చైతన్యరథం): ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. బనగానపల్లె కొత్త బస్టాండ్ నుంచి స్థానిక ఎంపీడీవో కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాలొన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల ఖాకీ చొక్కాను ధరించి.. స్వయంగా ఆటోను నడిపారు. అనంతరం బనగానపల్లి ఎంపీడీవో ఆఫీస్‌లో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ సభలో పాల్గొన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో 1170 మంది లబ్ధిదారులకు రూ. 1,75,50,000/- (ఒక కోటి 75 లక్షల 50 వేలు రూపాయలు) విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.



కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం కొక్కంటి క్రాస్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ , ఎమ్మార్పీఎస్ నాయకులు

# పుట్టపర్తి ఆటో డ్రైవర్ల సేవలో సంబరాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర, కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీమంత్రి రఘునాథరెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తిలో ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్ నేతృత్వంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆటోలో ప్రయాణించారు. కూటమి ప్రజా ప్రతినిధులు జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూలముఖ్యమంత్రి చంద్రబాబు శివప్రసాద్, బీజేపీ నాయకులు కూటమి పార్టీల నాయకులు బోయ రామాంజనేయులు, గంగాధర్ నాయుడు, విజయ్ కుమార్,సామకోటి ఆదినారాయణ,శ్రీరామ్ రెడ్డి, మల్లి రెడ్డి,వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, మైలే శివశంకర్, జయ చంద్ర, గోపాల్ రెడ్డి, సాలెక్క గారి శ్రీనివాసులు, కూటమి పార్టీల మహిళా నేతలు, ఆటో డ్రైవర్లు భారీగా తరలి వచ్చారు.

## మారువేషంలో మడకశిర ఎమ్మెల్యే

### ఆసుపత్రి సిబ్బంది, రోగులకు తెలీకుండా పరిస్థితులను ఆరా తీసిన ఎమ్మెస్

మడకశిర, (చైతన్యరథం): పట్టణంలోని శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తలకు క్యాప్, ముఖానికి మాస్క్ వేసుకొని, మారువేషంలో ప్రభుత్వాసుపత్రిలోకి వెళ్లి రోగుల యోగక్షేమాలను కనుక్కున్నారు, అనంతరం ప్రభుత్వాసుపత్రికి డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు . ఆసుపత్రికి మారువేషంలో వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చూసి రోగులు అవాక్కయ్యారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పనితీరుకు మడకశిర నియోజకవర్గ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు.



## ఆటోడ్రైవర్ల సేవలో శింగనమల ఎమ్మెల్యే

### పాల్గొన్న కలెక్టర్ ఆనంద్, కూటమి నేతలు



బుక్కరాయసముద్రం, (చైతన్యరథం): మరో హామీని నెరవేరుస్తూ.."ఆటోడ్రైవర్ల సేవలో.."కార్యక్రమం ప్రారంభం సందర్భంగా శనివారం బుక్కరాయసముద్రం చెరువు వద్దనున్న ముసలమ్మ కట్ట నుంచి ఆటోల ర్యాలీని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆటో ఎక్కి అక్కడి నుంచి సచివాలయం వరకు ప్రయాణం చేశారు. ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు, డీటీసీ వీర్రాజు, ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, డిస్టిక్ మిషన్ వాత్సల్య మిషన్ శక్తి కోఆర్డినేటర్ డాక్టర్ బీఎన్ శీదేవి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఘనంగా "ఆటో డ్రైవర్ సేవలో" ప్రారంభం

కడప, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు కడప నగరంలోని అప్సర సర్కిల్ నుండి భారీ ర్యాలీగా వెళ్లి వైయస్సార్ ఆడిటోరియంలో "ఆటో డ్రైవర్ సేవలో" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, జిల్లా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, జనసేన నాయకులు విశ్వనాథ్, మన్సూర్ అలీ ఖాన్, సుబ్బారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు దసరా కానుక

### ఆటోడ్రైవర్ల సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథం): దసరా కానుకతో ఆటో డ్రైవర్ల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో నడిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆటో డ్రైవర్లు మున్సిపల్ కార్యాలయం వరకు భారీ గా జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనంతపురం జిల్లాకు చెందిన మెగా చెక్కును అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 11లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారన్నారు.



సీఎం చంద్రబాబు 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కేవలం కొంత మంది ఆటో డ్రైవర్లకు 10వేలు ఇచ్చిందని కూటమి ప్రభుత్వంలో 15వేలు ప్రతి ఏటా అందజేస్తోందని చెప్పారు. రవాణా రంగం వృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



ఆత్మకూరు పట్టణంలో ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

## అభివృద్ధి పథంలో ఏపీ పరుగులు

### కడప జిల్లాలో రాష్ట్ర బీసీ శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడి

పులివెందుల/కడప, (చైతన్యరథం): ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. రాయలసీమలో హార్టీకల్చర్ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదేనని, పులివెందులకు నీరిచ్చింది కూడా తామేనని స్పష్టంచేశారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని, దీన్ని తట్టుకోలేక వైసీపీ విషం కక్కుతోందని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమంపై చర్చించడానికి సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. పులివెందులలో శనివారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలతో పేదలకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు అండగా నిలిచామన్నారు. త్వరలో పేదలకు ఇళ్లు పంపిణీ చేయనున్నామన్నారు.





## హమాస్‌ను దారికి తెచ్చిన ట్రంప్ అభినందించిన ప్రధాని మోదీ

ఇజ్రాయేల్, హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు. గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపనకు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు.గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసిన ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. ఆదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన హమాస్, బందీల విడుదలకు ఆంగీకరించింది. అయితే, ప్రతిపాదనలోని కొన్ని విషయాలపై ఇంకా చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. హమాస్ ప్రకటన నేపథ్యంలో గాజాపై దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు.

## 233 అడుగుల రావణబొమ్మ దహనం పాల్గొన్న స్పీకర్ ఓంబిర్లా

రాజస్థాన్‌లోని కోటా పట్టణంలో నిర్వహించిన 132వ జాతీయ దసరా వేడుకల్లో 233 అడుగుల రావణుడి బొమ్మను దహనం చేశారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ,లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సహా వేల సంఖ్యలో స్థానికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



రావణ దహనానికి సుదీర్ఘంగా ఆరు గంటల సమయం పట్టింది. ఒక దశలో హైడ్రాలిక్ క్రేను సాయంతో బొమ్మపైకి డీజల్ వెదజల్లాల్సి వచ్చింది. అయినా చివరలో కాలకుండా మిగిలిన కొంత భాగాన్ని కూల్చివేసి, నిప్పు పెట్టారు. మధ్యలో.. ఊరేగింపు కోసం తెచ్చిన ఓ ఏనుగు నియంత్రణ కోల్పోయి కాసేపు హడావుడి చేసింది. వీవీఐపీలు పాల్గొన్న ఈ వేడుకలో ఇష్టానుసారం డ్రోన్లు ఎగుర వేయడం విమర్శలకు దారి తీసింది.

## ఫాస్టాగ్ నిబంధనల సడలింపు

### వాహనదారులకు ఉపశమనం

జాతీయ రహదారులపై ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో కేంద్రం రెండు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఫాస్టాగ్ లేని వాహనాలు జాతీయ రహదారుల్లోని టోల్ గేట్ల వద్ద ఇప్పటి వరకు సాధారణ రుసుముకు రెండింతల మొత్తం చెల్లించాల్సి వచ్చేది. ఈ నిబంధనను సడలించింది. ఇలాంటి వాహనదారులు నగదు రూపంలో అయితే ఇప్పటి మాదిరిగానే రెండు రెట్లు చెల్లించాలి. అదే యూపీఐ ద్వారా 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తే, ఫాస్టాగ్ లేని వారు నగదు రూపంలో రూ.200, యూపీఐ ద్వారా అయితే రూ.125 చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాహనానికున్న ఫాస్టాగ్ ఖాతాలో డబ్బు ఉన్నప్పటికీ టోలుగేటు వద్ద వసూలు వ్యవస్థ వైఫల్యంతో తగిన మొత్తం కట్ కాకపోతే వినియోగదారులు ఉచితంగా వెళ్లిపోవచ్చు. కొత్త నిబంధనలు వచ్చేనెల 15 నుంచి అమల్లోకి వస్తాయి.

# ఎట్టకేలకు నీరవ్ మోదీ అప్పగింత

### - రంగం సిద్ధం

పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.వేల కోట్ల మేర మోసగించి యూకే పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైనట్లు సమాచారం. వచ్చే నెల 23వ తేదీన నీరబ్‌కుమార్‌ను భారత అధికారులకు అప్పగించే అవకాశాలున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.

అప్పగింత ప్రక్రియకు సంబంధించి భారత ప్రభుత్వం బ్రిటిష్ అధికారులకు తాజాగా హామీ పత్రం అందజేసింది. నీరబ్‌ను భారత్‌కు తీసుకొచ్చాక కేవలం మోసం, మనీలాండరింగ్ కేసుల్లో మాత్రమే విచారిస్తామని, ఇతర ఏజెన్సీల కస్టడీకి ఇవ్వబోమని అందులో పేర్కొన్నట్లు సమాచారం. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, కస్టమ్స్, ఆదాయపు పన్ను విభాగం సంయుక్తంగా ఈ హామీ పత్రాన్ని అందజేసినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. అంతేగాక, భారతకు అప్పగించిన తర్వాత నీరవ్ మోదీని ముంబయిలోని ఆర్డర్ రోడ్ జైల్లో ఉంచనున్నట్లు అందులో పేర్కొన్నారు. అతడికి హై ప్రొఫైల్ ఖైదీలకు అందించే



సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించినట్లు సమాచారం.

తన అప్పగింత ప్రక్రియను సవాల్ చేస్తూ ఇటీవల నీరవ్ మోదీ మరోసారి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనను భారతకు అప్పగిస్తే దేశంలోని బహుళ విచారణ సంస్థలు దర్యాప్తు పేరుతో చిత్రహింసలకు గురిచేస్తాయని అతడు తన పిటిషన్లో పేర్కొన్నాడు. ఈ కేసు మొత్తాన్ని తిరిగి ప్రారంభించాలని అభ్యర్థించాడు. ఈ పిటిషన్‌ను లండన్ కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలోనే భారత దర్యాప్తు సంస్థలు హామీ పత్రాన్ని సమర్పించాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, వచ్చేనెల 23వ తేదీన తదుపరి విచారణ సమయంలో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

తప్పుడు ఎల్‌వోయూలతో పంజాబ్ నేషనల్ బ్యాంకును నీరవ్ మోదీ మోసగించిన విషయం 2018 జనవరిలో వెలుగుచూసింది. దీంతో ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ దర్యాప్తు ప్రారంభించాయి. అయితే, అప్పటికే అతడు దేశం విడిచి పారిపోయాడు. ఈడీ అతడిని పరారైన ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని 2018 డిసెంబరులో బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. 2019 మార్చిలో నీరబ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అతడిని భారత్‌కు అప్పగించడానికి 2021లో అప్పటి బ్రిటన్ హోం మంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని సవాల్ చేస్తూ అతడు లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నప్పటికీ కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం దరఖాస్తు చేసినా అన్నిసార్లు భంగపాటుకు గురయ్యాడు.

## ఆయుధాలు వదిలేసి లొంగిపోవాల్సిందే

### మావోయిస్టులకు అమిత్ షా అల్టిమేటం

ఆయుధాలు వదిలేసి చర్చలకువచ్చే విషయంలో మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా'ఈవ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామన్నారు. పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు.మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని, ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గడ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. మార్చి 31, 2008 తర్వాత ఇటువంటి గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని



అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గడ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

## ప్రపంచపటంలో పాకిస్థాన్‌ను తుడిచేస్తాం

### దాయాదికి భారత్ సైన్యాధిపతి హెచ్చరిక

దాయాది పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఉగ్రవాద మూలాలను ఎగదోయడం మానుకోకుంటే ప్రపంచపటంలో పాక్ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన రాజస్థాన్లోని అనూప్‌లో ఒక సైనిక శిబిరాన్ని సందర్శించి, అక్కడ జవాన్లను ఉద్దేశించి మాట్లాడారు. జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్‌లో పర్యాటకుల ఊచకోతకు ప్రతిగా పాకిస్థాన్‌పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఆపరేషన్‌ను ఆయన ప్రస్తావించారు. పొరుగు దేశం తన తీరును మార్చుకోకుంటే ఆ ఆపరేషన్‌కు సంబంధించిన రెండో వెర్షన్ తీవ్రస్థాయిలో ఉంటుందని సంకేతాలిచ్చారు. “భారత్ ఇప్పుడు పూర్తి సంసిద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1 సమయంలో చూపిన సంయమనాన్ని ఈసారి మేం చూపలేకపోవచ్చు. ఈ



దఫా ఒక అడుగు ముందుకేస్తాం ప్రపంచ పటంలో కొనసాగాలా.. లేదా అని పాక్ ఆలోచించుకోవాల్సిన స్థాయిలో మా చర్యలు ఉంటాయి. ప్రపంచ పటంలో తన స్థానాన్ని కాపాడుకోవాలంటే, ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని పొరుగు దేశం ఆపాలి” అని పేర్కొన్నారు. ఈ మేరకు పోరుకు సన్నద్ధంగా ఉండాలని భారత సైనికులకు ఆయన పిలుపునిచ్చారు. “పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది”అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్లో ఉగ్రవాదస్థావరాల ఉనికిగురించి ప్రపంచానికి ఆధారాలు అందించామని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత బలగాలు 9లక్ష్యాలపై దాడి చేశామన్నారు. అందులో ఏడింటిపై సైన్యమే దాడి చేసిందన్నారు. మిగతా రెండింటిపై వాయుసేన విరుచుకుపడిందని తెలిపారు. ఉగ్రవాదాన్ని పాక్ ఎగదోయనంతకాలం ఆ దేశానికి చెందిన సాధారణ పౌరులపై మాకు ఎలాంటి కోపంలేదన్నారు. సరిహద్దుల్లో ఉంటున్న సాధారణ పౌరులను తాము సైనికులుగానే పరిగణిస్తామని చెప్పారు. వారు కూడా పోరాటంలో తమతో చేతులు కలపాలన్నారు. 1965, 1971 నాటి యుద్ధాల్లో అదే జరిగిందని పేర్కొన్నారు. “ఇది కేవలం సైన్యం సాగించాల్సిన యుద్ధం కాదు. ఇది దేశ పోరాటం” అని పేర్కొన్నారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అణిచేవేతను ఆపండి

### విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ హెచ్చరిక

నిరుద్యోగం, అధిక ధరలు తదితర సమస్యల పరిష్కారంతో పాటు ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)లోని ప్రజలపై అణచివేతను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అమాయకులైన ప్రజలపై భద్రతా బలగాల దమనకాండ, అమానుష చర్యలు, హక్కుల ఉల్లంఘనకు పాకిస్థాన్‌ను జవాబుదారీ చేయాలని భారత విదేశీ వ్యవహారాల శాఖ డిమాండ్ చేసింది. ఆక్రమిత కాశ్మీర్లోని సహజవనరులను దోచుకుంటూ స్థానికులపై ఉక్కుపాదం మోపుతున్న పాకిస్థాన్ పాలకుల విధానాలే అశాంతికి కారణమని విదేశీవ్యవహారాలశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న ప్రజలపై పాక్ భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో పీవోకేలో 12 మంది చనిపోవటంపై భారత్ తీవ్రంగా స్పందించింది.



గత కొన్నేళ్లుగా పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ప్రజలు తీవ్ర అశాంతితో రగిలిపోతున్నారు. స్థానికంగా జలవిద్యుత్ భారీ స్థాయిలో ఉత్పత్తి అవుతున్నప్పటికీ అధిక స్థాయిలో విద్యుత్ రుసుములు చెల్లించాల్సి రావడంపై ప్రజలు మండిపడుతున్నారు. పరిశ్రమలు నెలకొల్పకపోవడం, ఉపాధి కల్పనపై నిర్లక్ష్యం వహించడం,వివిధ రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులను పాకిస్థాన్ పాలకులు పెంచకపోవడంపైనా స్థానిక ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగులకు భారీ వసతులు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికే ప్రాధాన్యమివ్వడంపైనా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉద్యోగులకు వాహనాలివ్వడమే కాకుండా ఇంధన ధరల్లోనూ రాయితీనివ్వడం, వారికి వ్యక్తిగత భద్రతను కల్పించడంపైనా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భారత్లోని జమ్మూకశ్మర్ నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిరపడిన వారికి పీవోకే అసెంబ్లీలో కేటాయించిన 12 సీట్లను రద్దు చేయాలని కోరుతున్నారు. ఈ సీట్లలో తమకు నచ్చిన వారిని నియమించి ఇక్కడి అసెంబ్లీని అస్థిరపరిచేయత్నాలను పాకిస్థాన్ ప్రభుత్వం చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఇలా మొత్తం 38డిమాండ్లతో పీవోకే ప్రజలు ఉద్యమిస్తున్నారు. వీటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఇస్తున్న హామీలను ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో ప్రజలు రగిలిపోతున్నారు. ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సాయుధ బలగాలను, సైన్యాన్ని భారీ మొత్తంలో తరలించి బలప్రయోగంతో తాత్కాలికంగా అణచివేసినా కొద్ది కాలం తర్వాత ఆందోళనలు తిరిగి తలెత్తుతున్నాయి.

# ప్రయాణికుల రైలుపై రష్యా డ్రోన్ దాడి

కీవ్: ఉక్రెయిన్-రష్యా యుద్ధం అంత కంతకూ తీవ్రమవుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని ఉత్తర సమీ ప్రాంతంలో రష్యా దళాలు డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ప్రయాణికుల రైలుపై బాంబులు పడటంతో పలు బోగాలు మంటల్లో కాలిపోగా, సుమారు 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. దీంతో హుటాహుటిన రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగి సహాయ క చర్యలు చేపట్టాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ రష్యా చర్యపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. 'సమీ ప్రాంతంలోని రైల్వే స్టేషన్‌పై రష్యా క్రూరమైన డ్రోన్ దాడి జరిపింది. అత్యవసర సర్వీసులన్నీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయ పడిన వారి సమాచారం తెలుసుకుంటు న్నాం. ఇంతవరకూ 30 మంది గాయపడి నట్టు సమాచారం

## 30 మందికి గాయాలు

అందిందని ఆ ట్వీట్‌లో జెలెన్‌స్కీ పేర్కొన్నారు. సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుని రష్యా దాడులు చేస్తోందని, ప్రతి రోజూ రష్యా ఎంతో మంది ప్రాణాలు తీస్తోందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా ఉన్మాద చర్య పట్ల ప్రపంచం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించరాదని, యుద్ధ పరిష్కారం కోసం ఐరోపా, అమెరికా నుంచి ఎన్నో ప్రకటనలు వింటున్నప్పటికీ మాట సాయం సరిపోదని అన్నారు. బలమైన చర్యలు అవసరమని పేర్కొన్నారు. కాగా, రీజినల్ గవర్నర్ ఒలేహ్ హ్రిహెూరోవ్ ప్రయాణికుల రైలుపై రష్యా దాడి ఘటనను ధ్రువీక రించారు. వైద్యులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలి వద్ద సహాయక చర్య లు చేపట్టినట్టు వెల్లడించారు. డ్రోన్ దాడిలో కాలిపోతున్న ఫొటోల ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



## దేశం విడిచిపోతే రూ.2,500 డాలర్లు

### వలసదారులకు ట్రంప్ ఆఫర్

రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా వలసదారుల పిల్లలకు ఆయన యంత్రాంగం ప్రత్యేక ఆఫర్ను ప్రకటించింది. స్వచ్ఛందంగా దేశం వీడితే 2,500 డాలర్లు చెల్లిస్తామని తెలిపింది. అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్మెంట్ ఈ విషయాన్ని వెల్లడిం చింది. 14 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న వలసదారుల పిల్లలకు ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది. దేశం నుంచి స్వచ్ఛందంగా వెళ్లాలనుకునేవారికి వన్టైమ్ సెటిల్మెంట్ ఈ 2,500 డాలర్లు ఇవ్వనున్నట్లు తెలిపింది. దీనిపై స్పందించేందుకు వారికి 24 గంటల సమయం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇది ఎప్పటినుంచి అందిస్తుందనే వివరాలు వెల్లడించలేదు. ఈ ఆఫర్‌ను తొలుత 17 ఏళ్ల పిల్లల నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారని రాయిటర్స్ పేర్కొంది. ఇక, ఈ చర్యలను ఇమిగ్రేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఇది క్రూరమైన చర్య అని, పిల్లల రక్షణ చట్టాలను ఇది బలహీ నపరుస్తుందన్నారు. వారి జీవితాలను ప్రమాదంలో పడేస్తాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 2021 అక్టోబరు నుంచి తల్లిదండ్రులు లేకుండా సరిహద్దులు దాటిన 4,00,000 కంటే ఎక్కువ మంది పిల్లలను అమెరికా సరిహద్దు అధికారులు అరెస్టు చేశారు. 2008 చట్టం ప్రకారం వారిని తిరిగి స్వదేశాలకు పంపించే ముందు ఇమిగ్రేషన్ న్యాయమూర్తి ముందు వారిని హాజరుపరచాల్సి ఉంటుంది.

## హెచ్-1బీ వీసాపై మొదలైన పోరాటం

### ఫెడరల్ కోర్టులో పిటిషన్

హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయాన్ని సవాలు చేస్తూ వివిధ యూనియన్లు, సంస్థలు, మత సంఘాలు అమెరికాలో న్యాయ పోరాటం ప్రారంభించాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం ఇష్టారీతిన తీసుకున్నట్టు ఉందని అభ్యంతరం వ్యక్తం చేశాయి. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఓ ఫెడరల్ కోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఆదేశాలకు వ్యతిరేకంగా దాఖలైన తొలి పిటిషన్ ఇది. యూనైటెడ్ ఆటో వర్కర్స్ యూనియన్, అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్, ఓ నర్సు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీతో పాటు మరికొన్ని సంస్థలు ఈ పిటిషన్‌ను దాఖలు చేశాయి. విదేశీయుల రాకను అడ్డుకునేందుకు అధ్యక్షుడికి ఉన్న అధికారాలు హెచ్-1బీ వీసా చట్టానికి లోబడి ఉండాలని పిటిషనర్లు పేర్కొన్నారు. సమగ్రమైన ఈ చట్టబద్ధ వీసా విధానాన్ని మార్చే అధికారం ఆయనకు లేదన్నారు. అమెరికాకు ఆదాయం పెంచే ప్రయత్నం పేరిట ఫీజులు, పన్నులను విధించే అధికారం అమెరికా చట్టసభల పరిధిలోని అంశమని వాదించారు. ట్రంప్ ఆదేశాల కారణంగా హెచ్-1బీ వీసా విధానం పూర్తిస్థాయిలో మారిపోయిందని పిటిషనర్లు పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాల పేరిట మినహాయింపు పొందడం, లేదా భారీ మొత్తం చెల్లించి ఉద్యోగులను తెచ్చుకోవడమన్న రెండు ప్రత్యామ్నాయాలే సంస్థలకు మిగిలాయని తెలిపారు. ఎవరికి మినహాయింపు ఇవ్వాలన్న నిర్ణయం అమెరికా అంతర్గత వ్యవహారాల విభాగం, వలసల విభాగానికి ఉండటంతో నిబంధనలు ఇష్టారీతిన అమలయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఇది అవినీతికి దారి తీయొచ్చని కూడా హెచ్చరించారు. భారీ ఫీజుల కారణంగా సృజనాత్మకతకు అడ్డుకట్ట పడే విషయాన్ని కూడా పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయంలో శ్వేత సౌధం ఇప్పటికే తన చర్యలను సమర్థించుకుంది. హెచ్-1బీ వీసా విధానాన్ని కంపెనీలు దుర్వి్ని యోగపరచకుండా, అమెరికన్ల జీతాలు తగ్గకుండా చట్టబద్ధ మార్గంలో ఈ చర్య తీసుకున్నట్టు శ్వేత సౌధం ప్రతినిధి ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## జపాన్ ప్రధానిగా సనై తకైచి

### తొలిసారి మహిళకు అవకాశం

పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈ క్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు.

## హమాస్‌తో శాంతి ఒప్పందానికి సిద్ధమన్న ట్రంప్..

# అంతలోనే మళ్లీ ఇజ్రాయెల్ దాడులు

గాజాలో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మళ్లీ చుక్కెదురైంది. శాంతి ఒప్పందం కుదుర్చుకు నేందుకు హమాస్‌కు ట్రంప్ శుక్రవారం డెడ్‌లైన్ విధించారు. అయితే శాంతి నెలకొల్పేందుకు హమాస్ సిద్ధంగానే ఉందని తాజాగా ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటలకే గాజాపై ఇజ్రాయెల్ మళ్లీ విరుచుకు పడింది. ఈ దాడుల్లో సుమారు ఆరుగురు కన్నుమూశారు. ఓసారి జరిగిన దాడిలో ఒకే ఇంట్లోని నలుగురు దుర్మణం చెందారు. మరోసారి ఖాన్ యూనిస్ ప్రాంతంలో ఇద్దరు కన్నుమూశారు. అయితే, గాజాలో మిలిటరీ చర్యలను తగ్గించాలని ఇజ్రాయెల్ అధినాయకత్వం భావిస్తున్నట్టు దాడుల అనంతరం స్థానిక మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అంతకు మునుపు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం స్పందిస్తూ ట్రంప్ ప్లాన్‌లో తొలి దశను



తక్షణం అమలు పరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రకటించింది. అయితే, మిలిటరీ చర్యలను కట్టిపెడతారా, లేదా? అన్న విషయంలో మాత్రం మౌనం పాటించింది. రెండేళ్లుగా సాగుతున్న గాజా యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ విశ్వప్రయత్నం చేస్తున్నారు. శాంతిని నెలకొల్పేందుకు హమాస్ సిద్ధంగా ఉందని తాను నమ్ముతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇక బంతి ఇజ్రాయెల్ కోర్టులో ఉందని వ్యాఖ్యానించారు. గాజాపై బాంబుల దాడిని ఇజ్రాయెల్ కట్టిపెట్టి, బందీలను సురక్షితంగా వెనక్కు తెచ్చుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ యుద్ధాన్ని త్వరగా ముగించాలని చెప్పారు. 2023 అక్టోబర్ 7 నాటి హమాస్ దాడి తరువాత ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హమాస్ అప్పట్లో జరిపిన దాడిలో 1200 మంది మృతిచెందారు. మరో 251 మందిని బందీలుగా చేసి హమాస్ తీసుకెళ్లిపోయింది. ఇక ఇజ్రాయెల్ యుద్ధం మొదలెట్టాక గాజాలో సుమారు 66 వేల మంది మరణించారని అక్కడి అధికారులు చెబుతున్నారు. మానవతా సాయం అందడంలోనూ ఆటంకాలు ఏర్పడుతుండటంతో క్షామం తరహా పరిస్థితులు నెలకున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డ్రగ్స్ బోటుపై అమెరికా మిలటరీ దాడి



మాదక ద్రవ్యాలను తరలిస్తున్న బోటుపై అమెరికా మిలిటరీ తాజాగా జరిపిన దాడిలో నలుగురు మృతి చెందారు. వెనిజులా దేశ తీరానికి సమీపంలో శుక్రవారం ఈ దాడి జరిగిందని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీటర్ హెగ్‌సెత్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా విడుదల చేశారు. ఇప్పటివరకూ అమెరికా ఇలాంటి నాలుగు దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో కనీసం 21 మంది మరణించి ఉంటారని అంచనా. 'తాజా దాడిలో నలుగురు నిందితులు కన్నుమూశారు. వెనిజులా తీరానికి సమీపంలోని అంతర్జాతీయ సముద్ర జలాల్లో ఈ దాడి జరిగింది. భారీ స్థాయిలో వారు మాదక ద్రవ్యాలను అమెరికాకు తరలిస్తున్నారు. అమెరికా ప్రజలకు మాదకద్రవ్యాల ముప్పు తొలగిపోయే వరకూ ఈ దాడులు జరుగుతూనే ఉంటాయి' అని హెగ్‌సెత్ పేర్కొన్నారు. డ్రగ్ కార్టెల్స్‌గా పిలిచే మాదక ద్రవ్యాల ముఠాలపై పోరు చివరి వరకూ కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ అక్కడి చట్టసభల సభ్యులకు తెతలిపారు. అయితే, డ్రగ్స్ కార్టెల్స్‌నే టార్గెట్ చేస్తున్నామనేందుకు అమెరికా ఇప్పటి వరకూ ఎలాంటి ఆధారాలు చూపలేదు. అయితే, ఈ దాడులు చట్ట వ్యతిరేకమని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ఈ ముఠాలను అమెరికా ప్రభుత్వం విదేశీ సాయుధ దళాలుగా పేర్కొంది. వాటి చర్యలను అమెరికాపై దాడిగా అభివర్ణించింది. సెప్టెంబర్ 15న డ్రగ్స్ మూకలపై జరిగిన దాడికి సంబంధించిన వివరాలతో చట్టసభలకు నోటీసు పంపించామని శ్వేత సౌధం అధికారి ఒకరు తెలిపారు. అమెరికా దళాల దాడుల తరువాత అక్కడి చట్టసభలను ప్రభుత్వం అప్రమత్తం చేయాలని చట్టం చెబుతోంది. ఇక తాజాగా దాడికి సంబంధించిన వీడియోను ట్రంప్ కూడా తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. దాదాపు 50 వేల మంది అమెరికన్లను చంపేందుకు ఉద్దేశించిన విషాన్ని అడ్డుకున్నామని అన్నారు. అమెరికా చర్యపై కొలంబియా అధ్యక్షుడు మండిపడ్డారు. డ్రగ్స్ నిందితులు ఇలా బోట్లల్లో ప్రయాణించరని, వారు అమెరికాలో లేదా ఐరోపా, దుబాయ్‌లల్లో ఉంటారని తెలిపారు. అమెరికా దాడిలో మరణించిన వారు కరీబియన్ ప్రాంతానికి చెందిన పేద యువత అని విచారం వ్యక్తం చేశారు. బోటును అడ్డుకునే అవకాశం ఉండగా దాడికి దిగడం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఇది హత్య అని అభివర్ణించారు.

## అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణం కోసం పాక్ ప్రయత్నాలు

అమెరికా- పాకిస్థాన్ల మధ్య సంబంధాలు ఇటీవల బలపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణంపై పాక్ అమెరికా అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ ఇటీవల అగ్రరాజ్యంలో పర్యటించి సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఈ ప్రతిపాదనలు చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# టీమిండియా ఘన విజయం

- ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో దారుణంగా ఓడిన విండీస్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా జడేజా




అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా సునాయాస విజయం సాధించింది. మూడో రోజు ఆటలో ప్రత్యర్థిని 146 పరుగులకే ఆలౌట్ చేసిన భారత జట్టు ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం సొంతం చేసుకుంది. రెండు టెస్టుల ఈ టోర్నీలో ప్రస్తుతం భారత్ 1-0 ఆధిక్యాన్ని సాధించింది. మూడో రోజు శనివారం ఆట ప్రారంభానికి ముందే టీమ్ ఇండియా.. రెండోరోజు ఓవర్‌నైట్ స్కోర్ 448/5 వద్ద తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.
టీమిండియాకు అప్పటికే 286 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఉంది. అనంతరం తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ బ్యాటర్లు మరోసారి విఫలమయ్యారు. లంచ్‌కు ముందే అయిదు వికెట్లు కోల్పోయారు. లంచ్ సమయానికి కరేబియన్ జట్టు స్కోర్ 66/5గా ఉంది. లంచ్ అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన వెస్టిండీస్ జట్టు కనీసం టీ బ్రేక్ వరకు కూడా నిలవలేకపోయింది. లంచ్ తరువాత కూడా అదే తడబాటుకు లోనైన ప్రత్యర్థి జట్టు టీ బ్రేక్ వరకూ కూడా కొనసాగ లేక చతికిలపడిపోయింది. వెస్టిండీస్ బ్యాటర్‌లలో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోరును చేయగలిగారు.

వెస్టిండీస్ తన తొలి వికెట్‌ను 12 పరుగుల వద్ద చంద్రపాల్ రూపంలో కోల్పోయింది. సిరాజ్ బౌలింగ్‌లో (7.2) చంద్రపాల్ భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. అయితే నితీష్ రెడ్డి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. సిరాజ్ ఇచ్చిన శుభారంభాన్ని రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్ చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. చకచకా వికెట్లు కూల్చారు. వెస్టిండీస్ బ్యాటర్లలో అలిక్ అథనేజ్ (38, 74 బంతుల్లో, 3 ఫోర్లు) టాప్ స్కోరర్. జస్టిన్ గ్రీవ్స్ (25: 52 బంతుల్లో, 4 ఫోర్లు). జాన్ క్యాంప్‌బెల్ (14, 32 బంతుల్లో, 1 ఫోర్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా ఘోరంగా విఫలమయ్యారు.

టీమ్ ఇండియా బౌలర్లలో రవీంద్ర జడేజా 4, మహ్మద్ సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2, వాషింగ్టన్ సుందర్ ఓ వికెట్ తీసుకున్నారు. అటు బ్యాట్‌తోనూ (104 నాటౌట్), ఇటు బంతితోనూ (4/54) రాణించిన రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా (104, 176 బంతుల్లో, 6 ఫోర్లు, 5 సిక్సు), వాషింగ్టన్ సుందర్ (9, 13 బంతుల్లో) నాటౌట్‌గా లిచారు. భారత జట్టులో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేయడం విశేషం. కేఎల్ రాహుల్ (100: 190 బంతుల్లో, 12 ఫోర్లు), ధ్రువ్ జురేల్ (125: 210 బంతుల్లో, 15 ఫోర్లు, 3 సిక్సులు), రవీంద్ర జడేజా (104 నాటౌట్: 176 బంతుల్లో, 6 ఫోర్లు, 5 సిక్స్ లు) అద్భుతంగా రాణించారు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 2, జైడెన్ సీల్స్, జోమెల్ వారికన్, ఖేరీ పియెరీ తలో వికెట్ సాధించారు.

తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో విఫలమైన వెస్టిండీస్ 44.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌట్ అయింది. కరేబియన్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్ (32, 48 బంతుల్లో, 4 ఫోర్లు), షై హోప్ (26, 36 బంతుల్లో, 3 పోర్లు), రోస్టన్ చేజ్ (24, 43 బంతుల్లో, 4 ఫోర్లు) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు.

# టీమిండియా వన్డే కెప్టెన్‌గా గిల్

- ఆస్ట్రేలియా సిరీస్‌కు జట్టు ఎంపిక
- రోహిత్, కోహ్లికి చోటు
- గాయంతో పంత్, హార్దిక్ దూరం
- జడేజా, సంజు శాంసన్, షమీకి దక్కని స్థానం
- టీ 20 కెప్టెన్‌గా కొనసాగనున్న సూర్య




ఇకపై వన్డే మ్యాచుల్లోనూ టీమిండియాకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం సారథిగా ఉన్న సీనియర్ ఆటగాడు రోహిత్‌శర్మ కెరీర్ ముగింపు దశకు రావడంతో వన్డేపగ్గాలను కూడా గిల్‌కు అప్పజెప్పారు. రాబోయే ఆస్ట్రేలియా టూర్‌లో టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. రోహిత్‌శర్మ స్థానంలో జట్టు నాయకత్వ బాధ్యతలు గిల్ చేపట్ట నున్నాడు. శనివారం అజిత్ అగార్కర్ సారథ్యంలో సమావేశమైన సెలక్టర్లు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆస్ట్రేలియాలో అక్టో బర్ 19 నుంచి వన్డే సిరీస్ జరగనున్న విషయం తెలిసిందే. ఆ తరువాత ఐదు టీ 20మ్యాచ్‌లు జరుగుతాయి. ఆస్ట్రేలియాతో జరిగే వన్‌డే, టీ 20మ్యాచ్‌లకు సెలక్షన్ కమిటీ వేరువేరు జట్ల ను ప్రకటించింది. వన్డేల్లో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లికి చోటు కల్పించారు.

ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా అక్టోబర్ 19 నుంచి 25 తేదీల మధ్య మూడు వన్డేలు జరుగనున్నాయి. ఆ తరువాత అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకూ ఐదు మ్యాచుల టీ20 టోర్నీ జరగనుంది. ఇక శుభ్‌మన్ గిల్ ఇటీవలే టెస్టు క్రికెట్ జట్టు కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఇంగ్లండ్‌తో ఆండర్సన్-టెండుల్కర్ టెస్టు సరీస్‌ను డ్రాగా ముగించుకుని తన నాయకత్వ పటిమను రుజువు చేసుకున్నాడు. తాజాగా ముగిసిన ఆసియా కప్‌లో టీమిండియాకు సూర్యకుమార్ నేతృత్వం వహించగా గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లలో జట్టుకు శుభ్‌మన్ గిల్ నేతృత్వం వహిస్తాడన్న అంచనాలూ ఉన్నాయి.

వాస్తవానికి ఆస్ట్రేలియా టూర్‌కు టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఎంపిక అవుతాడని అంతా భావించారు. అయితే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, బీసీసీఐ సెక్రెటరీ దేవజిత్ సైకియాతో సెలక్టర్లు సుదీర్ఘంగా చర్చించారు. చివరకు శనివారం సమావేశంలో శుభ్‌మన్ గిల్‌ను వన్డే సారథిగా ఎంపిక చేశారు.

### వైస్ కెప్టెన్‌గా శ్రేయస్

ఆస్ట్రేలియా వేదికగా అక్టోబర్ 19నుంచి ఆసీస్,భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ నుంచే గిల్ వన్డే సారథిగా ప్రయాణాన్ని మొదలుపెడతాడు. కొంతకాలంగా జట్టుకు దూరంగాఉంటున్న శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్ వచ్చింది. అతడిని వన్డే జట్టు వైస్ కెప్టెన్ చేశారు. గత కొన్నేళ్లుగా భారత వన్డే జట్టును నడిపిస్తున్న రోహిత్‌శర్మ ఇకపై కేవలం ఆటగాడిగా మాత్రమే కొనసాగనున్నాడు. అతడితోపాటు స్టార్‌బ్యాటర్ విరాట్ కోహ్లికి కూడా వన్డే జట్టులో చోటుదక్కింది. కాగా ఆస్ట్రేలియా పర్యటనకు స్టార్ ప్లేయర్లు హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ గాయాల కారణంగా దూరమయ్యారు. ఇంగ్లండ్ పర్యటనలోగాయపడిన పంత్ ఇంకా పూర్తిఫిట్నెస్ సాధించలేదు. అదేవిధంగా యూఏఈ వేదికగా జరిగిన ఆసియాకప్‌లో గాయపడ్డ హార్దిక్‌పూర్తిగా కోలుకోవడానికి మరో నెల రోజుల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వీరిద్దరిని సెలక్టర్లు ఎంపికచేయలేదు. హార్దిక్‌పాండ్యా స్థానంలో యువ ఆల్రౌండర్ నితీష్ కుమార్‌రెడ్డి వన్డే, టీ20 జట్టులో చోటు దక్కించుకున్నాడు. నితీష్ గత కొన్నాళ్లగా కేవలం టెస్టు జట్టులో మాత్రమే కొనసాగుతున్నాడు. కానీ హార్దిక్ గాయం పడడంతో నితీష్‌కు జాక్‌పాట్ తగిలింది. పంత్ స్థానంలో ధ్రువ్‌జురెల్ ఎంపికయ్యాడు. మహ్మద్ షమి, రవీంద్ర జడేజా, సంజు శాంసన్‌కు అవకాశం కల్పించలేదు.

### బుమ్రాకు విశ్రాంతి..

కాగా ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు స్టార్‌పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. మహ్మద్ సిరాజ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చాడు. పేస్ బౌలింగ్ ఎటాక్‌ను సిరాజ్ లీడ్ చేయనున్నాడు. అతడితోపాటు యువ పేసర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ కృష్ణలు బంతిని పంచుకోనున్నారు. స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ చోటు దక్కించుకున్నారు.

ఇక టీ20 జట్టులో పెద్దగా మార్పులు చోటు చేసుకోలేదు. కెప్టెన్‌గా సూర్య కొనసాగుతుండగా.. నితీష్, సుందర్ కొత్తగా జట్టులోకి వచ్చారు. ఆక్టోబర్ 19 నుంచి భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభం కానుంది.

వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీష్‌కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్, ప్రసిద్ధ కృష్ణ. ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

టీ20 జట్టు: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్, కుల్దీప్, హర్షిత్, సంజు శాంసన్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.

# సమతుల్యత కోసం జడేజాను తీసుకోలేదు

- భవిష్యత్తు దృష్ట్యా గిల్‌కు సారథ్య బాధ్యతలు
- చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్






త్వరలో ఆస్ట్రేలియాలో జరగనున్న వన్డే సిరీస్‌కు టీమిండియా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు చోటు కల్పించకపోవ డంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ జడేజాను 50 ఓవర్ల ఫార్మాట్లో చూస్తామా.. లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌ను ప్రశ్నించగా క్లారిటీ ఇచ్చాడు. ఇది వ్యూహాత్మక నిర్ణయమని, జట్టు సమతుల్యత దృష్ట్యా జడేజాను ఎంపిక చేయలేదని పేర్కొ న్నాడు. ప్రస్తుతానికి ఇద్దరు ఎడమచేతి వాటం స్పిన్నర్లను ఆస్ట్రేలియాకు తీసుకెళ్లడం సాధ్యం కాదు. జడేజా సమర్థుడే. బ్యాటింగ్, బౌలింగ్ తోపాటు ఫీల్డింగ్ అద్భుతంగా చేస్తాడు. అతను ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోనూ ఉన్నాడు. అప్పటి వేదికలు, పరి స్థితుల కారణంగా మేము అదనపు స్పిన్నర్లను తీసుకున్నాం. ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనలో ఒకరికి మాత్రమే అవకాశం ఇవ్వగలం. వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్‌తో జట్టులో సమతుల్యత ఉంది. ఆస్ట్రేలియాలో మనకు అంతకంటే ఎక్కువ అవసరం ఉంటుందని నేను అనుకోను. ఇది కేవలం మూడుమ్యాచ్‌ల చిన్నసిరీస్. అందరికీ అవకాశం ఇవ్వలేము. దురదృష్టవశాత్తు ఈ సారి జడేజా మిస్‌అవుతున్నాడు.. అంతే అని ఆగార్కర్ వివరించాడు.

### అందుకే రోహిత్ శర్మపై వేటు

ఇదిలా ఉంటే.. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించడంపైనా అజిత్ అగార్కర్ స్పందించాడు. ఆస్ట్రేలియాతో వన్డే, టీ20 సిరీస్ల కు జట్టును ప్రకటించిన సందర్భంగా ఈ విషయంపై వివరణ ఇచ్చాడు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుంది. జట్టు అత్యుత్తమ ప్రయోజనాల గురించే ఆలోచించాల్సి ఉంటుంది. రానున్న కాలానికి ముందుగానే స్పందించి.. కొత్త వ్యక్తి (గిల్) చుట్టూ జట్టును నిర్మించాల్సి ఉంటుంది. ఇది సహేతుకమైన చర్య అని అగార్కర్ తమనిర్ణయాన్ని సమర్థించుకున్నాడు.

అదే విధంగా.. మూడు ఫార్మాట్లలో ముగ్గురు కెప్టెన్లు ఉండటం ప్రాక్టికల్‌గా అంతగా వర్కౌట్ కాదని.. అన్ని జట్లకు ఒకే కెప్టెన్ ఉండటం ద్వారా హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌కు కూడా పని సులువు అవుతుందని పేర్కొన్నాడు. అయితే, కెప్టెన్సీ నుంచి తప్పించడంపై రోహిత్‌తో ఎలాంటి చర్చ జరిగిందన్న విషయంపై మాత్రం అగార్కర్ స్పష్టతనివ్వలేదు. ఏదేమైనా వన్డే వరల్డ్ కప్-2027 టోర్నీని దృష్టిలో పెట్టుకుని.. కెప్టెన్సీ విషయం గురించి రోహిత్ మాట్లాడమని మాత్రమే అగార్కర్ వెల్లడించాడు. ఇక రోహిత్‌తో పాటు మరో దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా దేశీ క్రికెట్ ఆడాల్సి ఉంటుందా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. ఆటగాళ్లు అందుబాటులో ఉన్నపుడు కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాల్సి ఉంటుందని మేము స్పష్టంగా చెప్పామని పేర్కొన్నాడు.

# పంత్‌కు బీసీసీఐ పుట్టినరోజు శుభాకాంక్షలు

టీమ్ ఇండియా వికెట్‌కీపర్,బ్యాటర్ రిషబ్‌పంత్ పుట్టినరోజు సందర్భంగా బీసీసీఐ శుభాకాంక్షలు తెలిపింది. అతన్ని విష్‌చేస్తూ..సోషల్ మీడియాలో పోస్ట్‌పెట్టింది. 154 ఇంటర్నేషనల్ మ్యాచ్లు.. 5,507ఇంటర్నేషనల్ రన్స్, వికెట్ కీపర్‌గా, ఫీల్డర్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్లో 250 డిస్మిసల్స్.. విన్నర్ ఆఫ్ 2024 ఐసీసీ టీ20 వరల్డ్ కప్, 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ధైర్య వంతుడైన రిషబ్‌పంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు..అని బీసీసీఐ ఆపోస్ట్‌లో పేర్కొంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సమయంలో రిషబ్‌పంత్ పాదానికి తీవ్రగాయం అయింది. గాయంతోనే ఆ మ్యాచ్‌లో క్రీజ్లోకి వచ్చి హాఫ్‌సెంచరీ కూడా పూర్తిచేశాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదంవద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరువారాలు విశ్రాంతి అవసరమని వైద్యబృందం సూచించింది. దీంతో అతడు ఆసియా కప్‌లో పాల్గొనలేదు. ప్రస్తుతం వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్లోనూ ఆడటంలేదు. అక్టోబర్ 19నుంచి ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా సిరీస్‌కు దూరమయ్యాడు. పంత్ త్వరగాకోలుకొని తిరిగిజట్టుతో చేరాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## రిషబ్ ఫోన్ చేయగానే ఓకే అనేశా..



ప్రస్తుతం బాక్సాపీస్ వద్ద మంచి టాక్ తో అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్"– 1. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో భాంగ్రా రాజు రాజశేఖర్‌గా మలయాళ నటుడు జయరామ్ అలరించారు. ఆరంభం సన్నివేశాల్లో సాధారణంగా కనిపించిన ఆయన క్లైమాక్స్‌కు వచ్చే సరికి విశ్వరూపం చూపించారు. ఈ పాన్ ఇండియా మూవీలో తనకు చోటు దక్కడంపై జయరామ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. మూడేళ్ల కిందట 'కాంతార' విడుదలైనప్పుడు ఆ మూవీ చూసి ఆశ్చర్యపోయా. వెంటనే రిషబ్ శెట్టికి ఫోన్ చేసి, అభినందించాను. నేను ఫోన్ చేయగానే 'సర్ నేను మీకు పెద్ద అభిమానిని. మీ సినిమాలు చూస్తూ పెరిగాను అని రిషబ్ అన్నాడు. కేరళ–కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో రిషబ్ కుటుంబం చాలా కాలం ఉందట. కన్నడతో పాటు, మలయాళ చిత్రాలను చూసి నన్ను అభిమానించాడట. మా ఇద్దరి మధ్య ఈ సంభాషణ జరిగిన కొన్ని నెలలకు మళ్లీ అతడి నుంచి నాకు ఫోన్ వచ్చింది.. 'కాంతార:చాప్టర్–1" కథ చెప్పి, ఇందులో మీరు నటించాలని అడిగాడు. మరో ఆలోచన లేకుండా నేను ఒప్పుకొన్నా అని జయరామ్ తెలిపారు. 90వ దశకం నుంచి మలయాళ, తమిళ చిత్రాల్లో నటిస్తున్న జయరామ్ ప్రస్తుతం తెలుగులోనూ వైవిధ్యమైన పాత్రలతో అలరిస్తున్నారు.

ఇక ప్రపంచవ్యాప్తంగా 'కాంతార: చాప్టర్ –1' తొలి రోజు రూ.89 కోట్లకుపైగా వసూలు చేసింది. కన్నడ చిత్రానికి ఫస్ట్ డే ఈ స్థాయి కలెక్షన్స్ రావడం విశేషం. 24 గంటల్లో 'బుక్ మై షో'లో 1.28 మిలియన్లకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. 'బుక్ మై షో'లో ఈ ఏడాదిలో ఈ స్థాయిలో టికెట్లు అమ్ముడుకావడం ఇప్పటి వరకు రికార్డు.

## అశ్లీలతకు తావులేకుండా తీసిన సినిమా 'శశివదనే'



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ .. సాయి చెప్పిన కథ మొదట్లో నాకు నచ్చలేదు. ఆయనేం చెబుతున్నాడో కూడా అర్థం కాలేదు. కథగా అయితే అర్థం కాలేదు కానీ ఆయన చెప్పిన సీన్లు నచ్చాయి. ఇందులో ఆయన రాసుకున్నట్టుగా ఫాదర్ అండ్ సన్ ఎమోషనల్ సీన్స్ ఇంత వరకు తెలుగులో రాలేదు. గోదావరి జిల్లాల్ని అద్భుతంగా చూపించిన సాయి కుమార్ పనితనం గురించి అందరూ చెప్పుకుంటారు. గౌరీ క్యాస్ట్యూమ్స్, శర్వా మ్యూజిక్, అనుదీప్ ఆర్ఆర్ అన్నీ అద్భుతంగా కుదిరాయి. అశ్లీలతకు తావు లేకుండా నిజాయితీగా ఓ మంచి సినిమాను చేశాం. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆనందంతో బయటకు వస్తారు. ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు అని మాత్రం చెప్పగలను అన్నారు.

డైరెక్టర్ సాయి మోహన్ మాట్లాడుతూ 'నేను ఇండస్ట్రీలోకి రావాలన్నది మా నాన్న కల, కోరిక. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన తేజకి, గౌరీకి థాంక్స్. రక్షిత్ ఓ పది రోజుల షూటింగ్ తరువాత నన్ను చాలా గట్టిగా నమ్మారు. శర్వా, అనుదీప్ నాకు మంచి మ్యూజిక్, ఆర్ఆర్ ఇచ్చారు. నేను ఎంత అందంగా రాసుకున్నానో.. అంతకు మించి అనేలా కోమలి నటించారు. కథ చెప్పిన వెంటనే శ్రీమాన్ ఓకే చేశారు. ఆయన చేసిన సింగిల్ షాట్ సీన్ గురించి అందరూ చెప్పుకుంటారన్నారు.

నిర్మాత అహితేజ మాట్లాడుతూ 'శశి వదనే' కోసం మేం ఎంత కష్టపడ్డా కూడా ఆడియెన్స్‌కి మంచి అనుభూతిని ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. మాకు ముందు నుంచీ కూడా మీడియా ఫుల్ సపోర్ట్ ఇచ్చింది. ఈ మూవీ ఏ ఒక్కరినీ కూడా నిరాశపర్చదు. నాకు అంతగా అనుభవం లేకపోవడంతోనే రిలీజ్‌లో జాప్యం కలిగింది. కంటెంట్ మీద మా అందరికీ నమ్మకం ఉంది. సినిమా పూర్తి కాకముందే అన్ని రైట్స్ అమ్ముడుపోయాయి. 'శశివదనే' లాంటి క్లైమాక్స్‌ను నాకు తెలిసినంత వరకు అయితే తెలుగులో ఇంత వరకు చూడలేదు' అని అన్నారు.

హీరోయిన్ కోమలి ప్రసాద్ మాట్లాడుతూ 'శశివదనే' నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. నేను ఇందులో పోషించిన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. క్లైమాక్స్ చాలా కొత్తగా ఉంటుంది. థియేటర్లో అందరినీ మా సినిమా కచ్చితంగా సర్ ప్రైజ్ చేస్తుందన్నారు.

## 10 నుంచి జియో హాట్‌స్టార్‌లో 'మిరాయ్'

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్'. ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్ స్టార్ తెలిపింది.



కథేంటంటే కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని సామ్రాట్ అశోక్ పశ్చాత్తాపడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు.

కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాల పై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.

## 9 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో వార్-2?



ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'వార్– 2 ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమయినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. 2019లో విడుదలైన 'వార్‌కు కొనసాగింపుగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఇది రూపొందింది. అయితే ఈ సినిమా అక్టోబర్ 9 నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీలో ప్రసారం కానున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

కాగా ఈ సినిమా ఫలితంపై తాజాగా హృతిక్ స్పందించారు. తాను ఈ సినిమా షూటింగ్ మొత్తం చాలా సరదాగా పూర్తి చేశానని చెప్పారు. ఒక నటుడిగా తాను చేయాల్సింది చేశానన్నారు. కబీర్ పాత్రను చాలా సరదాగా పూర్తి చేశాను. నాకు ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తిగా తెలుసు కాబట్టి సులభం అనిపించింది. నేను ఎవరికైనా చెప్పేది ఒక్కటే.. దేన్నయినా తేలిగ్గా తీసుకోండి. ఒక నటుడిగా మీ బాధ్యతను మీరు 100 శాతం చేయండి. మీ పని మీరు చేసే ఇంటికి రండి. ఈ సినిమా విషయంలోనూ నేను అదే చేశాను. నేను చేయాల్సింది చేశాను. ఫలితం మన చేతుల్లో ఉండదని పోస్ట్‌లో హృతిక్ పేర్కొన్నారు. ఈ సినిమా విడుదలైన తర్వాత హృతిక్ పెట్టిన తొలిపోస్ట్ ఇదే కావడం గమనార్హం.

## ఓజీ.. ఐటమ్ సాంగ్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే, నిడివి కారణంగా ఇందులో నేహాశెట్టితో తీసిన ఐటమ్ సాంగ్‌ను చిత్ర బృందం తీసేసింది. ప్రేక్షకుల నుంచి 'ఓజీ'కి మంచి స్పందన రావడంతో ఇటీవల థియేటర్లలో ఆ పాటను జోడించారు. ఇప్పుడు యూట్యూబ్ వేదికగా చిత్ర బృందం ఆ పాటను పంచుకుంది. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.



## దిగొచ్చిన యూ ట్యూబ్?



అభిషేక్, ఐశ్వర్య దంపతుల విషయంలో యూ ట్యూబ్ దిగొచ్చినట్లుగా సమాచారం. తమకు సంబంధించిన ఏఐ వీడియోలపై యూ ట్యూబ్‌పై రూ.4 కోట్లకు అభిషేక్, ఐశ్వర్య దంపతులు పరువు నష్టం దావా వేశారు. తాజాగా దీనిపై యూట్యూబ్ దిగొచ్చినట్లు బాలీవుడ్ లో కథనాలు వెలువడుతున్నాయి. అభిషేక్ , ఐశ్వర్యల ఫొటోలు, వీడియోలను సంస్థ తొలగించినట్లు తెలుస్తోంది. ఏఐ జనరేట్ చేసిన వందల సంఖ్యలో వీడియోలను, ఫొటోలను తమ ప్లాట్ఫామ్ నుంచి యూట్యూబ్ తొలగించినట్లు సమాచారం.

వీరిపై యూట్యూబ్లో మొత్తం 259 వీడియోలు ఉన్నాయని వాటికి ఇప్పటి వరకూ 1.6 కోట్ల వ్యూస్ వచ్చాయని తాజాగా వాటిని ఆ సంస్థ తొలగించిందని బాలీవుడ్లో కథనాలు వస్తున్నాయి. వీరిద్దరికీ సంబంధించిన ఏఐ అకౌంట్ కూడా తొలగించినట్లు పేర్కొన్నాయి..

అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నారంటూ ఇటీవల అభిషేక్ బచ్చన్, ఐశ్వర్యారాయ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, వారికి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ యూట్యూబ్‌లో వారి ఏఐ ఇమేజ్‌లు తొలగించలేదంటూ రూ.4 కోట్లకు పరువునష్టం దావా వేసింది. దీంతో యూట్యూబ్ వీరి ఫొటోలను పూర్తిగా తొలగించినట్లు సమాచారం.